SIMUETANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS



ఆంధ్రపత్రిక



303811

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ✻✻✻ విజయవాడ సోమవారం 10-5-1971 Regd. B. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 39 6 పుటలు 15 పైసలు

ముఖ్యమంత్రి భవనంవద్ద పదిమంది ఎం. ఎల్. సి. ల ధారణ

ఉద్యోగుల సమ్మె పరిష్కారానికై ఒత్తిడి : పోలీసుల నిరోధం

ఈ పద్ధతి తగదని సభ్యులకు శ్రీ బ్రహ్మానందరెడ్డి హితవు

(ఆంధ్రపత్రిక విలేకరి) హైదరాబాద్ మే 9: ముఖ్యమంత్రి నివాస భవనం ఉదయం ధారణ చేయడానికి పదిమంది ప్రయత్నించారు. కాని పోలీసులు నిరోధించారు.

28 రోజులుగా నాలుగున్నర లక్షలమంది ప్రభుత్వోద్యోగులు చేస్తున్న సమ్మెను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రిని ఒత్తిడి చేసేందుకు శాసన సభ్యులు యీ దారుణం తలపెట్టారు.

నివాదాలు చేసికొంటూ ఊరేగింపుగావచ్చిన శాసన సభ్యులను మొదట పోలీసులు ముఖ్యమంత్రి నివాసానికి ఒక ఫర్లాంగు దూరంలో అడ్డు చేశారు. ఆ తర్వాత 'అదంత విలయం; గేట్లు, సమీపంలో గల ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ వరకు శాసన సభ్యులను వెళ్లనిచ్చారు. ఇదా తమను ముందుకు పోనివ్వాలని శాసనసభ్యులు పోలీసులతో కొంతసేపు తీవ్రంగా వాగ్వివాదం జరిపారు. అనంతరం సబ్‌స్టేషన్ వద్ద కాలి బాటలు (పేవ్‌మెంట్లు)పై శాసనసభ్యులు కూర్చుని, నినాదాలు చేశారు.

ఎం. ఎల్. సి. లకు ముఖ్యమంత్రి హితవు

ముఖ్యమంత్రి కొంత సేపు అయ్యాక బయటికి వచ్చి ఈ పద్ధతి బాగుండలేదని, ఈ సమస్యను గురించి తమ వద్దకు వచ్చి సంప్రదిస్తే బాగుండునని హితవు చెప్పారు.

ఇతర మార్గాలు ఏవీ ఫలించనందుకు ఈ మార్గము అవలంబించామని వారు జవాబు ఇచ్చారు.

ధారణ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు: సర్వశ్రీ జూపూడి యజ్ఞనారాయణ, వి. రామారావు, మన్నవ గిరిధరరావు, ఘంటంగారావు, కె.రామచంద్రారెడ్డి, కె.ఎల్. మహేంద్ర, ఎస్. ముత్యాలరెడ్డి, సింగరాజు రామకృష్ణయ్య, కె. కోటేశ్వరరావు, వి. పి. రాఘవాచారి.

రేపుకూడా ధారణ కార్యక్రమం జరుగుతుంది. శాసనమండలి పై పదిమంది సభ్యులు ఒక ప్రకటన చేస్తూ, ఉద్యోగుల సమంజస మైన కోర్కెలను ముఖ్యమంత్రి పట్టించుకోకుండా ఉన్నందువల్ల ప్రభుత్వ నిర్బంధానమ్మె వల్ల పరిసరాల ప్రతిష్ఠించబడిన యీ పరిస్థితులు తొలగించాలని వారు కోరారు

వెండి వస్తువుల పార్శిల్‌లో రాళ్లు

కర్నూలు, మే 9 : కర్నూలులోని ఒక వెండి, బంగారు నగల వ్యాపారస్థుడు మద్రాసులోని ఒక కంపెనికి రు. 3 వేలు విలువ గల వెండి వస్తువులకు ఆర్డర్ ఇవ్వగా, అక్కడి నుంచి రైల్వేపార్సిల్‌లో వేసిన వెండి వస్తువులతోపాటు రాళ్లు, ఇనుపముక్కలుకూడావచ్చాయి. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి)

ఎన్. జి. ఓ. ల కోర్కెలపై ప్రభుత్వ వైఖరి అనుచితం

కన్వీనర్ శ్రీ ఐ. బి. రామకృష్ణ విమర్శ

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, మే 9: ఎలాంటి ప్రచారం సమ్మెనాం లేకుండా నిరవధిక సమ్మెలో రాష్ట్ర ప్రభుత్వోద్యోగులంతా పాల్గొనడం వ్యక్తిగత దృఢసంకల్పంపై సమ్మె బలం ఆధారపడి వుంటుందని, నిర్వాహకుల వల్ల కాదనడానికి నిదర్శనమని కన్వీనర్ శ్రీ ఐ. బి. రామకృష్ణ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ రామకృష్ణ తమ ప్రకటనలో ఇలా తెలిపారు: ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో తమ అభిప్రాయం వ్యక్తం చేయడమే బహుశా సమ్మెకు ఆమోదప్రదమైన పరిష్కారం కనుగొనడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడానికి కారణం కావచ్చు. ఉద్యోగుల కోర్కెలు పరిశీలనకైనంత వరకు ఏ రాజకీయ వర్గానికి చెందిన వారైనా మేధావులంతా ఉద్యోగుల ఉద్యమానికి తమ మద్దతు, ఇవ్వగలరు.

రాష్ట్రం సమగ్ర ఆదాయం 103 కోట్ల రూపాయలన్నదాన్ని 110 కోట్ల రూపాయలన్నదాన్ల ఆమోదించినది. ఈ లెక్కలు పూర్తిగా తప్పు అని పట్టిస్తున్నవి. రాష్ట్ర నగరుల వాస్తవ పరిస్థితి ఈ క్రింది విధంగా ఉన్నది.

రెవిన్యూ ఆదాయాలు: 1960—61 రు. 81.72 కోట్లు.

అంచనావేసిన ఆదాయాలు: 1971—72 రు. 300.14 కోట్లు.

పెరిగిన శాతం: 364 శాతం.

ఆదాయాల పరిస్థితి ఇలా వుండగా పౌర పరిపాలనా ఖర్చు 1958—59 లో వున్న 19 శాతం నుంచి 1969—70 లో 14 శాతానికి తగ్గింది. రిజర్వు బ్యాంకు వారినిబట్టి ప్రకారంజీతాలపెంపుకు అభినిబంధిస్తైన వ్యయాన్ని లెక్కగట్టడంలో ప్రభుత్వం విద్య, ప్రజారోగ్యం వైద్యసర్వీసులు, వ్యవసాయం, పబ్లిక్ వర్క్స్, పరిశ్రమల వంటి అభివృద్ధి కార్యక్రమాలపై వ్యయాన్ని కూడా లెక్క గట్టుతున్నది. అభివృద్ధి కార్యక్రమాలు, అభివృద్ధేతర కార్యక్రమాలపైన వ్యయాన్ని మితం చేసి మొత్తం సిబ్బందిపై వ్యయంగా చెప్పి ప్రజలను తప్పుత్రోవ పట్టించడం సక్రమం కాదు.

110 కోట్ల రూపాయల ఖర్చులో 76 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుపెట్టడం జరుగుతున్నది. పౌర పరిపాలనపై వాస్తవమైన ఖర్చు 34 కోట్ల రూపాయలు మాత్రమే.

ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక క్లిష్ట స్థితికి మన్నులు, ఇసుకల బకాయిల వసూలులో నాంద్యం ప్రధాన కారణం. నరదాలు, తుపానులు, దుర్భిక్షాలు దీనికి పూర్తి కారణమని చెప్పజాలేదు. సమాజమంతో సంబంధ వర్గాలకు ప్రభుత్వం అందజేస్తున్న సహాయం ప్రజలకు తెలిసేలా చేయగా పన్నులు, ఇసుకల బకాయిలు వసూలు చేస్తే ఒక ప్రకటనను ప్రచురించమని గౌరవనీయ ప్రభుత్వాన్ని అభిలషించి చేయవలసి కోరాము. ప్రకృతి వైపరీత్యముల వల్ల ఇసుకలు, పన్నుల బకాయిలు వసూలు నాయుదాయిత్తం మొత్తం బకాయిలలో 10 శాతం మాత్రం ఉంటుంది. మిగతా 90 శాతం కావాలని నిర్లక్ష్యం చేయడమే. తెలంగాణా ప్రాంతంలోని ఎక్సయిజు బకాయిలలో చాలావరకు మాజీ హైదరాబాద్ రాష్ట్రానికి చెందినవని, అవి వసూలు చేయడం సాధ్యంకాదని అనడానికి కూడా వీలులేదు. తెలంగాణా ప్రాంతంనుంచి ఎక్సయిజు సుంకం బకాయిలలో ఎక్కువ భాగం 1969 నుంచి వసూలు కాకుండా ఉన్నదని, దీనికి కారణాలు తెలియరని మీకు అందిన రూపాయి అయిన సమాచారాన్ని బట్టి

(మిగత 4వ పేజీలో)

మార్కెటింగ్ పెంచుటకు సమిష్టి విపణి తీర్మానం

బెల్జియం, హాలెండ్‌ల కూడా తమ కరెన్సీల విలువను పెంచే సూచన

బ్రసెల్స్, మే 9: ఐరోపా సమిష్టి విపణి దేశాలలోకి డాలర్ల ప్రవాహాన్ని ఎదుర్కొనడానికై మార్కెటింగ్ విలువను పెంచి కొంతకాలం పాటు విడుదల చేయడానికి సమిష్టి విపణి దేశాల మంత్రిమండలి నేడు అనుమతించింది.

సమిష్టి విపణి దేశాలన్నీ తమ కరెన్సీల విలువను పెంచాలని నిన్నటి సమావేశంలో పశ్చిమ జర్మనీ ప్రతిపాదించింది.

దీని పై సుదీర్ఘమైన చర్చలు జరిగాయి సమిష్టి విపణి దేశాల కరెన్సీలను పెంచడానికి ఫ్రాన్సు వ్యతిరేకించింది.

అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికన్ డాలర్ విలువ పడిపోతున్న దృష్ట్యా డాలర్‌తో హెచ్చు సంబంధాలు కలిగిన సమిష్టి విపణి దేశాలు తమ కరెన్సీల గురించి పునరాలోచించు కొనవలసిన స్థితి ఏర్పడింది.

డాలర్ ప్రవాహాన్ని నిరోధించడానికి ఈ దేశాల కరెన్సీలను ఏ మేరకు సవరించేదీ ఇంకా నిర్ణయం కాలేదు.

కాని ఎట్టి పరిస్థితిలోను తమ డాలర్ విలువను తగ్గించే సమస్య లేదని నిక్సన్ పభుత్వం మొదటనే ప్రకటించింది. అయితే ప్రస్తుతం తలయెత్తిన సంక్షోభ నివారణకు ఇలా కూడా సహాయపడగలదని అమెరికా తెలిపింది. అయితే మార్కెట్ విలువ పెరుగుటకు సమిష్టి విపణి దేశాలు అనుమతించిన పరిణామంగా ఐరోపా మార్కెట్‌లో డాలర్‌కు కొన్ని చిక్కులు ఏర్పడవచ్చు.

జపాన్‌కు ఒత్తిడి

టోక్యో, మే 9: సమిష్టి విపణి దేశాల మంత్రిమండలి నేడు తీసుకున్న నిర్ణయం ఫలితంగా తమ ఎగుమతి కరెన్సీ పై పెర్చ ఒత్తిడి రాగలదని జపాన్‌లోని బ్యాంకింగు వర్గాలవారు నేడు చెప్పారు.

శ్రీ మిలెంటి పోపోవిక్ ఆకస్మిక మృతి

యుగోస్లావియా అగ్రనాయకులు

బెల్గ్రేడ్, మే 9 : యుగోస్లావియా ఫెడరల్ అసెంబ్లీ అధ్యక్షులు శ్రీ మిలెంటి పోపోవిక్ శనివారం రాత్రి ఆకస్మాత్తుగా మరణించారు. ఈయన అధ్యక్షుడు టిటో తరువాతి స్థానాధిపతి అగ్రనాయకులు. రాజ్యాంగరీత్యా కూడా యీయన టిటో తరువాత వెంటనే ఉంటుంది. ఆయన వయస్సు 57 1967 నుంచి పార్లమెంట్ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. 1939 నుంచి కమ్యూనిస్టు కార్యకర్త.



అమెరికా మారినర్ అంతరిక్ష నౌక ప్రయోగం విఫలం

కేప్‌కెనెడి(ఫ్లారిడా) మే 9: అంగారకగ్రహ యాత్ర నిమిత్తం అమెరికా నిన్న ప్రయోగించిన మారినర్ అంతరిక్ష నౌక ప్రయోగం విఫలమైంది.

మారినర్ అంగారక నౌకను అంతరిక్షంలో ప్రయోగించవలసిన వాహక రాకెట్ అట్లాస్ సెంటార్ సరిగ్గా పని చేయని కారణంగా యీ అంగారక గ్రహ అంతరిక్ష నౌక ప్రయోగం విఫలమైంది.

మారినర్ అంతరిక్ష నౌకను తీసుకుని అట్లాస్ రాకెట్ పైకి దూసుకు పోయిన 15 నిమిషాలలోనే వైఫల్యం ఏదురైంది. రాకెట్ రెండవ దశలో కొన్ని యిబ్బందులు తలఎత్తినట్లు అధికారులు ప్రకటించారు.

ఈ మారినర్ నౌక అనుకున్న ప్రకారం ప్రయాణం చేసివట్లయితే నవంబర్‌లో, అంగారక గ్రహ కక్ష్యలో ప్రవేశించివుండేది. ఈ విధంగా మారినర్ తొలి ప్రయోగం విజయవంతమైతే రెండో మారినర్ ప్రయోగం కూడా జరిగేది. మొత్తం యీ మారినర్ ప్రాజెక్టు వ్యయం అంచనా 164 మిలియన్ డాలర్లు అని భావిస్తున్నారు.

ఈ మారినర్ వాహక రాకెట్ రెండు అంతరిక్షంలో కొట్టుకు పోతున్నాయో లేక అట్లాంటిక్ సముద్రంలో పడిపోతాయో వెంటనే తెలియరావటం లేదు.

ఈ అంగారక గ్రహ పరిశోధనా యాత్ర వైఫల్యంలో అమెరికా అంగారకగ్రహ పరిశోధనలకు తీవ్ర విఘాతం కాగలదు అని భావిస్తున్నారు.

బారత్‌లో బంగ్లాదేశ్ శరణార్థుల సమస్యలు

ఢిల్లీ వచ్చిన సమితి ప్రతినిధివర్గంతో కేంద్రమంత్రి శ్రీ ఖాదిల్కార్ చర్చలు

న్యూఢిల్లీ, మే 9: ఐక్యరాజ్యసమితిలో శరణార్థుల వ్యవహారాల ఉపసంఘానికి చెందిన ప్రతినిధివర్గం నిన్న ఢిల్లీ వచ్చి కేంద్ర పునరావాస శాఖ మంత్రి శ్రీ ఆర్.కె. ఖాదిల్కర్‌తో కలుసుకున్నది.

తూర్పుబెంగాల్ నుంచి వచ్చిన శరణార్థుల సమస్యలను, దీని వెనుకగల రాజకీయ కారణాలను శ్రీ ఖాదిల్కర్ సమితి ప్రతినిధులకు వివరించారు.

1947 లో దేశ విభజన జరిగినప్పుడు కూడా శరణార్థుల సమస్య ఎదురైనదని, కాని ఇప్పుడు వచ్చిన సమస్య దానికి పూర్తిగా భిన్నమైనదని శ్రీ ఖాదిల్కర్ వారితో చెప్పారు.

తూర్పుబెంగాల్ పరిస్థితి

అమెరికా సెనెట్ ఉపసంఘంలో చర్చ

వాషింగ్టన్, మే 9 : తూర్పు బెంగాల్ పరిస్థితిపై అమెరికా సెనెట్‌లో విదేశ వ్యవహారాల ఉపసంఘం సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ ప్రసంగాన్ని వింటుంది.

సెనెట్‌లో శరణార్థుల ఉపసంఘానికి కెనెడి అధ్యక్షుడు.

తూర్పు పాకిస్తాన్ ప్రజలకు ఏ విధంగా సహాయం చేయవచ్చునో నిర్ణయించడానికి ఈ సమావేశం వచ్చే మంగళవారం వాడు ఏర్పాటు చేయబడింది. డెమొక్రాటిక్ పార్టీ సెనెటర్ ఒకరు చెప్పారు.

పాక్ సైన్యం కాల్పులు

అగర్తలా సరిహద్దులో : ఒకరుమృతి ఒకరికిగాయాలు

అగర్తలా, మే 9 : పాకిస్తాన్ సైన్యం నేటి తెల్లవారుజామున ఇక్కడికి 50 కిలోమీటర్ల దూరంలోని సోనాముర ప్రాంతంమీద జరిపిన కాల్పులలో ఒక భారతీయుడు మరణించాడు. మరొకరు గాయపడ్డారు.

మద్రాసుకు ఉప రాష్ట్రపతి రాక

మద్రాసు, మే 9 : ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ ఢిల్లీ నుంచి విమానంలో నేడు గం. 12—40 లకు ఇక్కడకు వచ్చారు. ఆయన 10రోజులు దక్షిణాదిన పర్యటిస్తారు. రేపు కోయంబత్తూరు మీదుగా ఊటీ వెడతారు.

రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల అమలు చట్టరీత్యానే జరగాలి

కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్ల ప్రతిఫలం నిర్ణయ వివాదంపై ఢిల్లీ హైకోర్టు తీర్పు



"ఈ సారి తాంత్రి అయిదు శాతం ఏమైపోయారూ!"

న్యూఢిల్లీ, మే 9 : ప్రభుత్వ విధానానికి సంబంధించి రాజ్యాంగంలో గల ఆదేశసూత్రాలను వర్తింప జేయడంలో కార్యనిర్వాహక శాఖ చట్టానికి మించి, వ్యవహరించే వీలులేదని ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది.

ఆర్థిక వ్యత్యాసాలు తగ్గించి, సంపద కేంద్రీకరణను నిరోధించవలసిందిగా రాజ్యాంగం ప్రభుత్వానికి ఇచ్చిన ఆదేశానికి సంబంధించి ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచి ఇటీవల ఒక తీర్పు ఇస్తూ, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక చక్కెర ఫ్యాక్టరీ తాలూకు ఇద్దరు మేనేజింగ్ డైరెక్టర్లకు నెలకు రు. 1,20,000లు చొప్పున గరిష్ట వార్షిక ప్రతిఫలం చొప్పున నిర్ణయిస్తూ కంపెనీ లాభార్జన జారీ చేసిన ఉత్తర్వులను కొట్టివేసింది.

స్వర్గీయ ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి 1959లో కంపెనీల (సవరణ) బిల్లుపై పార్లమెంటులో నిర్వహిస్తున్న "ఏ వ్యక్తికి సంవత్సరానికి రు. 1,20,000 లేదా నెలకు రు. 10,000 లకు మించి ప్రతిఫలం చెల్లించరాదని నిర్ణయించిన మన్నిక సూత్రానికి బోర్డు ఉత్తర్వు లోబడుగా ఉన్నది.

అయితే చట్టరూపం దరించిన బిల్లు, ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ తన వార్షిక నికర లాభంలో డైరెక్టర్లకు చెల్లించదగు మొత్తం 11 శాతానికి మించరాదని గరిష్ట పరిమితి నిర్ణయించిందని, బోర్డు విధించడానికి ప్రయత్నించిన గరిష్ట పరిమితి చట్టం సూచించిన గరిష్ట పరిమితికంటే తక్కువగా ఉన్నదని, అందువల్ల అది చెల్లదని కోర్టు అభిప్రాయపడింది.

ప్రజల పరిస్థితిని మెరుగు పరచడానికి దగ్గర త్రోవలు అనుసరించడాన్ని వ్యతిరేకిస్తూ అమెరికా న్యాయమూర్తి ఒకరు నిర్ణయించిన సూత్రాన్ని ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచి న్యాయమూర్తులు శ్రీ హార్‌దయాల్ హార్దీ, శ్రీ వి. ఎస్. దేశపాండే ఉటంకిస్తూ, బోర్డు లాభాన్ని తాము ప్రకటిస్తున్నామనీ, అయితే, దానిని పరిపాలనా వ్యవస్థ నిర్ణయించే గరిష్ట పరిమితి ద్వారా కాక, చట్టాన్ని సవరించడం ద్వారా సాధించడం మంచిదని తెల్పారు.

అప్పర్‌డోయాబ్ షుగర్ మిల్స్ లిమిటెడ్ సంస్థ పెట్టుకున్న దరఖాస్తుపై డివిజన్ బెంచి ఈ తీర్పు ఇచ్చింది. ఆ కంపెనీ శ్రీయుతులు రాజేందర్‌లాల్, నరేందర్‌లాల్‌లను నెలకు చెరి రు 5 వేల జీతాలపై మేనేజింగ్ డైరెక్టర్లుగా నియమించింది. జీతానికితోడు వార్షిక నికర లాభంలో 3.5 శాతం వారికి చెల్లించడానికి, ఇతర సదుపాయాలు కల్పించడానికి కూడా ఆ కంపెనీ అంగీకరించింది.

కంపెనీ లాభార్జన ఈ మేనేజింగ్ డైరెక్టర్ల నియామకాన్ని ఆమోదించింది గాని, వారి జీతాలపై గరిష్ట పరిమితిని విధించింది. ఆ మీదట కంపెనీ కోర్టుకు వెళ్లింది.

చట్టం విధించిన పరిమితులకు లోబడి మేనేజింగ్ డైరెక్టర్ల ప్రతిఫలాన్ని కంపెనీ నిబంధనలను బట్టిగాని, కంపెనీ సర్వసభ్య సమావేశం ఆమోదించిన తీర్మానాన్ని అనుసరించిగాని సూత్రమే నిర్ణయించవలసి ఉంటుందని కూడా డివిజన్ బెంచి పేర్కొనవచ్చు.

ఆ విధంగా నిర్ణయించబడిన ప్రతిఫలాన్ని చట్టాన్ని అనుసరించి కంపెనీ, ప్రభుత్వము కూడా ఆమోదించవలసి ఉంటుందని కోర్టు వివరించింది.

మొట్టమొదటి మేనేజింగ్ డైరెక్టర్ల నియామకాన్ని ఆమోదించడంలో షరతులు విధించేందుకు తనకు గల అధికారాన్ని పురస్కరించుకుని నిర్ణయించబడిన ప్రతిఫలాన్ని మార్చే అవకాశం తనకు కలదని కంపెనీ లాబోర్డు చేసిన వాదాన్ని ప్రస్తావించి షరతు స్వరూపానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వబడిన అధికారం (చట్టాన్ని అనుసరించి) న్యూనంగా పేర్కొనబడింది. అయితే ఇందుకు వినియోగించబడిన పదాలే పరిమితులను సూచిస్తున్నాయని డివిజన్ బెంచి వ్యాఖ్యానించింది.

న్యాయమూర్తులు ఈ సందర్భంలో మూడు రకాల పరిమితులను పేర్కొన్నారు. (1) చట్టంలోని నిబంధనలు (2) చట్టాన్ని అనుసరించి నిర్దిష్టదాధికారాన్ని సరళంగా న్యాయసమ్మతంగా వినియోగించుకోవాలి. (3) విధించిన షరతు స్వరూపం చట్టంలోని నిబంధనకు విరుద్ధంగా ఉండరాదు.

కొమిల్లా వద్ద పాక్ సేనలు

విమోచన దళాల తీవ్ర పోరాటం

అగర్తల, మే 9 : కొమిల్లా పట్టణపు పొలిమేరల్లో పాకిస్తానీ సైన్యానికి, బంగ్లాదేశ్ విమోచన దళాలకు తీవ్ర పోరాటం సాగుతున్నట్లు తెలియవచ్చింది. సరిహద్దుకు భారతం ఉన్నవారికి ఆ తతిమ్మ శబ్దాలు స్పష్టంగా వినిపిస్తున్నవి.

ఇది ఇలా ఉండగా ఇక్కడకు అరు మైళ్ల దూరంలోని అఖౌరా సబ్ డివిజన్‌లో పోరాటం ఇంకా కొనసాగుతున్నట్లు చేరిక్కడకు వార్తలు అందినవి.

శత్రు సైన్యాలకు తీవ్ర నష్టం కలిగిస్తున్న ముక్తిపౌజుకు చెందిన గెరిల్లా దళాలు, పాకిస్తానీ సైనికులు భారీయెత్తున శతఘ్ని శబ్దాలు ప్రారంభించిన దృష్ట్యా పకీర్ గ్రామంనుంచి ఉపసంహరించుకున్నవని ఈ వార్తలు తెల్పుతున్నవి.

క్వాస్బా, అఖౌరా మధ్య గల రాజపూర్ గ్రామంనుంచి శత్రు సైన్యాలను పి 7న గెరిల్లా దళాలు తరిమికొట్టి ఇంకా సిబ్బందిలో ఉన్నవి.

పాకిస్తానీ సైన్యం అంతర్జాతీయ సరిహద్దు వద్ద సైనికులు పాటించవలసిన నిబంధనలను ఉల్లంఘించి అఖౌరా గస్తీ కేంద్రానికి ఒకటిన్నర మైళ్ల దూరంలో ఇప్పుడు నివాసం ఉన్నట్టు లాజా వార్తలు తెలుపుతున్నవి.

సమితి ప్రతినిధివర్గం కలకత్తా రాక

సరిహద్దు ప్రాంతాల పర్యటనకై

కలకత్తా, మే 9 : ఐక్యరాజ్యసమితిలో శరణార్థుల వ్యవహారాల ఉపసంఘం ప్రతినిధివర్గం నేడు కలకత్తా వచ్చింది. నుగ్గురు సభ్యులుగల ఈ ప్రతినిధివర్గానికి శ్రీ చార్లెస్ వైస్ నాయకుడు.

శ్రీ మెస్ ఉండం విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ, సరిహద్దు ప్రాంతాలలో తాము పర్యటించడానికి గల ప్రధానోద్దేశం శరణార్థుల సమస్యలను పరిశీలించి ఏ మేరకు సహాయం చేయవచ్చునో అంచనా వేయడమేనని చెప్పారు.

ఈ ప్రతినిధివర్గం ఢిల్లీనుంచి నేడిక్కడకు వచ్చింది.

తూర్పు బెంగాల్‌నుంచి వచ్చిన శరణార్థులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక సహాయం చేయడానికి పిఠాపురం పథకాలను గురించి తాము పరిశీలిస్తామని ఆయన తెలిపారు.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల అధికారులు ఈ ప్రతినిధివర్గ సభ్యులను కార్లలో బస్సర్ హాట్, బన్‌గాన్‌లలోని శరణార్థుల శిబిరాలకు తీసుకువెళ్లారు. ఈ ప్రతినిధివర్గం అస్సాం, త్రిపురలను కూడా సందర్శిస్తుంది.

సి. పి. డబ్లు డి. మద్రాసు

మద్రాసు పోరమహావాత్రశయం వద్దనెయిన్ రవేవే (07.25)కు అనుబంధముగా ప్రస్తుతం ఉన్న అత్యవసర బ్యారేలను (మార్గములను) లభ్యమైన చేయు మనులకుగాను తేది 26—5—71 సా. 3 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఏనియస్ కన్స్ట్రక్షన్ డివిజన్, సి పి డబ్లు డి, శాస్త్రిభవన్, 35 హడ్సోన్‌రోడ్, మద్రాసు—6వారు సీలుచేసిన టెండర్లు కోరుతున్నారు. అంచనా విలువ రు. 27,26,973—. టెండరు ఫారములు 24—5—71 నకు రు 15లు మరియు సేల్సుటాక్సు 3 శాతంపంతున చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములను 4—5—71 తేది ఇండియన్ ట్రేడ్ జర్నల్‌లోను చూడ వచ్చును. davp. 635(134)71

ఆంధ్ర పత్రిక వారపత్రిక చదవండి

కావలెను

వస్త్రక్రయము అమ్ముడుపోయే మా ఉత్పత్తులను పంపిణీచేయుటకు ఇండియా అంతటా వెంటనే అతి ఉత్సాహంతో పనిచేయు నల సేల్స్ రిప్రజెంటేటివులు కావలెను. ప్రారంభపు జీతము రు. 400. అనుభవము విధానంగా నుండదగ్గదిగలేదు. వివరములకు, Vijayajyoti Industrial Corporation, Maneckji Wadia Building, 4th Floor, 127 Mahatma Gandhi Road, Bombay—1

RAJASTHAN STATE LOTTERIES

FIRST PRIZE

Rs.16 LAKHS

20 నెం. డ్రా 12—5—71 ఒక టిక్కెట్ వెల రు. 1/-

రోజు వారీ డ్రా వివరములు

డ్రా తేది: 7—5—1971

రు. 7500 ప్రైజు—మీటర్ పైకిలో నెం. D 176343

రు. 500 ప్రైజు పొందిన 9 నెంబర్లు

E 949629	F 302365
G 749264	H 206613
J 371095	K 492305
A 944977	B 382203
C 325483	

ఈ సీరీస్‌లో గల పై నెంబర్లకు టిక్కెట్టుకు రు. 50 వంతున 90 కన్సోలేషన్ ప్రైజులు కూడా గలవు.

బైర్జెర్,
స్కూల్ పేపర్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

స్టాకిస్టులు కావలెను

రుచికి, మన్నికకు పేరుకల రోజువారీండ్, రసం పొడుము, పసుపు పొడుల్లు అమ్ముటకు ఏజంట్లు, స్టాకిస్టులు కావలెను. ఆంధ్రమార్కెట్ ఇంక్రస్ట్రీస్, రామరాజ్యనగర్, విజయవాడ—1.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు

టెండర్ నోటీసు

No. Aiv. 6/2774 70 Dt 30-4-71

ఫిర్మస్ డిపార్టుమెంటు యొక్క మొదటి అంతస్తుగదికి పేటుకొయ్యతో తయారు చేసిన స్టాలకి సరఫరాచేయు పనికి సీలుచేసిన టెండర్లను రిజిస్ట్రార్, ఆంధ్రాయూనివర్శిటీ, వాల్తేరువారు 25—5—71 సా. 4 గంటల వరకు స్వీకరించెదరు. షెడ్యూళ్ళు, స్పెసిఫికేషన్లను, వాటి ఖరీదును రు. 4లు చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రార్ వారినుండి పొందవచ్చును.

జె. ఎస్. శాస్త్రి,
అసిస్టెంట్ కంట్రోలర్ అఫ్ స్టోర్స్, యూనివర్శిటీ లఫీసు, వాల్తేరు.

కనుబడుటలేదు

ఈమె! నీకోసం అమ్మ, నాన్నగారు చాలా బాధపడుతున్నారు. కాబట్టి వెంటనే బయలుదేరి రావలయును.

ఈ అమ్మాయి ఆచూకీ తెలిసిన వారు వెంటనే క్రింది చిరునామాకు తెలుప వలయును.

శ్రీ టి.కే. రామలింగయ్య
తుళ్ళూరునగర్, కర్నూలు.

వైద్యము

బాబా యోగేశ్వరుడు

అన్ని రకముల దీర్ఘరోగ దుర్గుణము మరియు వేదనలు. చూడుడు:
బాబా ఆయుర్వేద నిలయం,
రామరాజ్యనగర్, విజయవాడ—1.

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు

టెండరు నోటీసు

"ఎంప్రెస్ డాక్స్" నెం. 501-C పాత్రవు పనుకు నెం. 4, రే-కై-టె. పునర్నిర్మాణం పని" యందు అనుభవము గల కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు ఆహ్వానించుచున్నవి.

టెండరు విలువ: రు. 76,873/-

పనుల టెండర్లు, పీస్ క్లర్కులు, ఇంజనీర్, పోర్టు ట్రస్టు వారిచే 18-5 తేది నుండి 3 గంటలవరకు అందుకోవబడ ఆదే రోజు మధ్య 3-0గ్ గంటలకు తరువాత టెండరు కమిటీవారిచే, కోరబడిన టెండరు కలుగజేసిన పక్షాన టెండర్లు తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు ఆఫీసు పనివేళలు ప్రతిపనిదినమందైనను టెండరు పెట్టు ఒకటి! రు. 10/— (పది రూపాయలు మాత్రం) పంపిన పైచ్చార్జియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పోర్టు ట్రస్టు (పబ్లిసిటీ సెక్షన్) వారికి పోస్టు ద్వారా పంపబడును. పైచార్జియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మరియు చీఫ్ అకౌంట్స్ ఆఫీసరుగారి సంతకాలు గల కొరకు పంపుదరఖాస్తులతోపాటు అవసరమైన ఇంజనీరు, నిర్మాణపట్టణం పోర్టు ట్రస్టువారికి దాఖలు చేయవలెను. దరఖాస్తు పైన పస్పష్టంగా (i) డబ్బు డిపాజిట్ చేసి యున్న పని పేరు, (ii) టెండరు పెట్టదలచిన కంట్రాక్టరు పేరు (iii) కంట్రాక్టరు అడ్రసు వ్రాయవలెను.

టెండరు ఫారముల ఖరీదును పని ఆర్డరుద్వారా చెల్లించారు అయిన పని యొక్క టెండరు ఫారముల కాపీలేదని స్పష్టంగా ఎం... కూపనులో తెలుపవలెను. అటు చేయకున్నచో, టెండరు ఫారములు పంపకపోవుదును. అందుకై పోర్టు ట్రస్టు యొక్క బాధ్యత వహించదు.

టెండరుదారు గడువిన మూడు నెలల్లోగా ఇమ్మనంటే సమలు రు. 77,000 విలువకు తక్కువ లేకుండా చేసినట్లు తగిన రుజువును టెండరు ఫారములోకు పంపు దరఖాస్తులోపాటు జతపర్చి పంపవలయును. అట్లు జతపరచి పంపని యెడల టెండరు ఫారములు జారీ చేయబడవు. మరియు డబ్బు వాపసు చేయబడదు.

పైన పేర్కొనిన నిబంధనలు పోస్టు పబ్లిసిటీ యే కారణములేనుక యే దరఖాస్తుదారుకైనా టెండరు ఫారములు జారీచేయక పోవుటకు చేయు అధికారమును చీఫ్ ఇంజనీరు రిజర్వు చేసికొనియున్నారు.

చీఫ్ ఇంజనీరు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయము

ప్రకటన

No. 98/ACAD-1/71-2 dated 5-5-1971.

1970-71 విద్యాసంవత్సరమునకు ఇంటెగ్రేటెడ్ బి.ఎస్‌సి. (అగ్రికల్చర్) మరియు బి. వి. ఎస్‌సి. డిగ్రీ కోర్సుల దటి సంవత్సరం తరగతుల ప్రవేశము.

రాజేంద్రనగర్, వ్యవసాయ కళాశాలలో ఇంటిగ్రేటెడ్ బి.ఎస్‌సి (అగ్రికల్చర్) కోర్సు మొదటి సంవత్సరం తరగతులు, రాజేంద్రనగర్ పశువైద్య కళాశాలలో ఇంటిగ్రేటెడ్ బి. వి ఎస్‌సి కోర్సు మొదటి సంవత్సర తరగతులలో ప్రవేశమునిమిత్తము ఆంధ్రప్రదేశు నందిన పురుషులగా ప్రాంతాలలోని అభ్యర్థుల నుండి నిర్ణీత ఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

పై కోర్సులలో ప్రవేశము కొరకు దరఖాస్తుఫారం ప్రాస్పెక్టసులను రు.2—00లు స్వయంగా చెల్లించిగాని, లేక మనిఆర్డరు చేసిగాని రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాంపీఛీన్, దిలకుష, సోమాజిగూడ, హైదరాబాద్—4 వారినుండి పొందవచ్చును. పోస్టుద్వారా ప్రాస్పెక్టసు, దరఖాస్తుఫారములను తెప్పించుకొనదలచిన అభ్యర్థులు మనిఆర్డరు కూపనుమీద తమపూర్తి చిరునామాను మరియు తమకు ఏ కోర్సుకు దరఖాస్తు కావలసినది స్పష్టంగా వ్రాయవలెను.

ఇంటిగ్రేటెడ్ బి ఎస్‌సి. (అగ్రికల్చర్) మరియు బి.వి.ఎస్‌సి. డిగ్రీ I వ సంవత్సరం కోర్సులలో ప్రవేశమునకు అర్హతలు.

(ఎ) ఈ క్రింది పేర్కొన్న సబ్జక్టులలో ఏ రెండింటితోనైనను పి. యు. సి. లేక హెచ్. ఎస్ (ఎం.పి) ఎస్‌సి. లేక హెచ్ ఎస్ ఎం పి ఎస్ ఎస్‌సి లేక వీటికినమానముగా గుర్తించబడిన మరియొక పరీక్ష ఉత్తీర్ణులై యుండవలెను.

బి. ఎస్‌సి (అగ్రికల్చర్):—(1)ఫిజికల్ సైన్సస్ (2)బయాలాజికల్ సైన్సస్ లేక నాచురల్ సైన్సస్ (3) అగ్రికల్చరల్ సైన్సస్ (4) మాథెమాటిక్స్.

బి.వి.ఎస్‌సి:—(1) ఫిజికల్ సైన్సస్ (2) బయాలాజికల్ సైన్సస్ లేక నాచురల్ సైన్సస్ (3) మాథెమాటిక్స్.

(బి) సెడ్యూలు కులములు, సెడ్యూలు తెగలకు చెందని యితర వర్గములకు చెందిన అభ్యర్థులు బి. ఎస్‌సి (వ్యవసాయము), బి.వి. ఎస్‌సి కోర్సులలో ప్రవేశముకోరుతున్నట్లయితే అర్హతను నిర్ణయించిన పరీక్షను ఒకేదఫాలో ఉత్తీర్ణులైయుండి, అప్పటికే సబ్జక్టులలో సగటున 50శాతమునకు తక్కువ లేకుండా మార్కులు పొందియుండవలెను.

(సి) సెడ్యూలు కులములు, సెడ్యూలు తెగలకుచెందిన అభ్యర్థులు ఈ కోర్సులలో ప్రవేశము కోరుతున్నట్లయితే అర్హతకు నిర్ణయించిన పరీక్షను ఒకేదఫాలో ఉత్తీర్ణులై యుండి అప్పటికే సబ్జక్టులలో సగటున 40శాతంకు తక్కువ లేకుండా మార్కులు పొందియుండవలెను. సెడ్యూలుతెగలకుచెందిన అభ్యర్థులు అర్హతకు నిర్ణయించిన పరీక్షను ఒకటికంటే హెచ్చు దఫాలలో ఉత్తీర్ణులై యుండి అప్పటికే సబ్జక్టులలో 40 శాతంకు తక్కువ లేకుండా మార్కులు పొందినవారుకూడా ప్రవేశము పొందుటకు అర్హులు కాగలరు.

(డి) మొదటి సంవత్సరం బి. ఎస్‌సి (అగ్రికల్చర్) కోర్సులోమూడుసిట్టులు ప్రస్తుతం ఎస్. ఎస్. ఎల్. సి. లేక సమాన పరీక్ష ఉత్తీర్ణులై వి.ఎల్. డబ్లు యలుగా పని చేస్తున్నవారికి కేటాయించబడినవి.

(ఇ) మొదటి సంవత్సరం బి.వి. ఎస్‌సి కోర్సులో 1సీటును పి యు సి లేక సమానపరీక్ష పాస్టు చేసిన అభ్యర్థులు లేక మాథెమాటిక్స్‌లో ఉత్తీర్ణులైయుండి ప్రస్తుతములైన స్థానిక పోస్టుమాస్టర్లుగా పనిచేస్తున్న వారికి కేటాయించబడినవి.

పై పేర్కొనబడిన దరఖాస్తులను రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయవిశ్వవిద్యాలయము వారికి 5—6—1971తేదిలోగా అందునట్లు పంపవలెను. గడువుతేదికి తర్వాతవేరు దరఖాస్తులను పరిశీలించరు.

గమనిక:—ఈ కళాశాలలో మిగతాసీట్లులో చేర్చుకొను విషయమై ఆంధ్ర ప్రాంతమునకు అడ్మిషన్లు ప్రారంభమునకు ముందు ప్రత్యేక ప్రకటన వెలువడగలదు.

జి. వెంకటరత్నం,
రిజిస్ట్రార్.

హైదరాబాద్—4.

దక్షిణ రైల్వే—నోటీసు

మద్రాసు సెంట్రల్ మరియు మద్రాసు విద్యాసంబంధ సెక్షన్లకు సంబంధించి కుర్చీలు రిజర్వేషన్ ఆఫీసునందు గల టికెట్ సెంట్రల్ మార్చుబడినది.

కొత్త నంబర్లు యీ క్రింది విధముగా నుండగలవు.

మద్రాసు సెంట్రల్ ఎక్స్‌ఛేంజ్: 38797
రిజర్వేషన్: 38585
విద్యార్థుల రిజర్వేషనులు & ఎక్స్‌ఛేంజ్: 20203

మద్రాస్ 6—5—71
(Pub/4/1/M/63)

డివిజనల్ సూపరింటెండెంటు

6% ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు బాండ్స్ 1983 రు. 450 లక్షలకు

(వడ్డీ చెల్లించుటకు, అసలు తిరిగియిచ్చుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హామీ గలదు)

ఇండియన్ ట్రస్టు చట్టముక్రింద ఈ బాండ్లు ట్రస్టీ సెక్యూరిటీలు మరియు ఇన్సూరెన్సు చట్టము, బ్యాంకింగ్ కంపెనీల చట్టము క్రింద అప్రూవుడ్ సెక్యూరిటీలుగ వుండగలవు.

జారీ విలువ రు. 99—75 ఒక వంద రూపాయలకు సమాన మొత్తముగా 24 మే 1983న తిరిగి యివ్వబడును.

చందాలను రొఖముగా లేక చెక్కుల రూపములో 24 మే 1971 నుండితీసుకొనెదరు. మొత్తం చందాదార్ల పూర్తిమొత్తం సుమారుగా రు. 495 లక్షలకు చేరినంతనే ముందు నోటీసు లేకుండానే చందాదార్ల జాబితాలు ముగించబడును. కాని 29 మే 1971 తేదిన బిజినస్ పూర్తి అయ్యేలోపు మాత్రము పై జాబితా ముగించబడదు.

దరఖాస్తులను (ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలలోనూ, బొంబాయి, మద్రాసులలో గల బ్రాంచీలలోనూ (బి) స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఢిల్లీ, కలకత్తా బెంగుళూరు బ్రాంచీలలోనూ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలు లేని చోట్ల గల స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా బ్రాంచీలలోనూ (సి) రాష్ట్రంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు లేని చోట్ల ప్రభుత్వ ట్రెజరీలలోనూ (డి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల అన్ని ఆంధ్రా బ్యాంకు బ్రాంచీలలోనూ (ఇ) ఆంధ్రప్రదేశ్‌లో గల సిండికేట్ బ్యాంక్ బ్రాంచీలన్నింటిలోనూ స్వీకరించెదరు.

జారీకి సంబంధించిన నిబంధనలు గల ప్రకటనను మరియు దరఖాస్తు ఫారములను, పై తెలిపిన అన్ని రిసీవింగ్ ఆఫీసులలోలోనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలోనూ, ఎలెక్ట్రిసిటీ బోర్డు కార్యాలయములలోనూ అభించగలవు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము,

టెండరు నోటీసు

Proceedings No. LS 3/F. 86 T/93/71 dt. 1-5-71

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీముకు సంబంధించి ఈ క్రింద పేర్కొనిన పనికి సీలువేసిన టెండర్లను మూడవరోజు బుధవారం ఇంజనీరు, సివిల్ అండ్ ఇన్‌వెస్టిగేషన్, ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంట్, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—4, ఆంధ్రప్రదేశ్ వారికి తేది 15—6—71 సా. 3 గంటల లోపు చేరునట్లు ఆహ్వానించబడుచున్నవి.

శ వి పే రు	పనియొక్క మహారు విలువ	ధరావత్తు	టెండరు షెడ్యూలు ఖరీదు	కాంట్రాక్టు కాలపరిమితి	టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు స్వీకరించు ఆఖరుతేది	టెండర్లు స్వీకరించు ఆఖరు తేది	కాంట్రాక్టు తరహా
1	2	3	4	5	6	7	8
నవర్ కెపాల్ యొక్క మై 0—4—560 వద్ద డాంకరాయి అక్వెడెక్టు నిర్మాణము.	రు. 25 లక్షలు	రు. 62500	రు—పై 51—50	18 మాసములు	11—6—71	15—6—71	లంకం

2. టెండర్లు 15—6—1971 తేదిన సా. 4 గంటలకు హాజరైన టెండరర్లు, లేదా వారి అనుమతి పొందిన ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

ఆసక్తిగల టెండరు దారులు టెండరు ఫారం ఖరీదును పే ఆఫీసర్, పి. పి. ఎస్. ఇ. బోర్డు, విద్యుత్ సౌధ, హైదరాబాద్—4 వారికి రొఖముగా లేక మనిఆర్డరు ద్వారా చెల్లించి, దరఖాస్తు వ్రాసుకొని చీఫ్ ఇంజనీర్ (సివిల్) ఎలక్ట్రిసిటీబోర్డు, విద్యుత్‌సౌధ, గ్రాండ్‌హోటల్, హైదరాబాద్—4 నుండి నిర్ణీత టెండరు స్పెసిఫికేషన్లను 20—5—1971 తేది నుండి అన్ని పనిరోజులలోనూ పొందవచ్చును.

3. టెండరు షెడ్యూళ్లను స్వయంగా లేక తమ అనుమతి పొందిన ఏజంట్లు ద్వారా తీసుకొనవలెను.

దరఖాస్తుదారులు తమ దరఖాస్తులలో ప్రత్యేకంగా కోరుకున్న మీదటనే టెండరు ఫారములు పోస్టులో పంపబడును. ఇందుకుగాను టెండరు షెడ్యూలు ఖరీదుతోపాటు రు. 5.00లు అదనంగా చెల్లించవలెను. పోస్టుద్వారా టెండరు ఫారములు పంపినపుడు అవి చేరక పోయినను లేక సకాలములో అందక పోయినను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు ఎంత మాత్రము బాధ్యత వహించదు.

4. టెండరు షెడ్యూళ్ళను, స్పెసిఫికేషన్లను ఖరీదును ఒకసారి చెల్లించిన సొమ్మును ఎట్టి పరిస్థితులలో తిరిగి యివ్వబడదు.

5. ధరావత్తు డబ్బు ఈ క్రింద సూచించిన పద్ధతులలో చెల్లించవచ్చును.

(1) పూర్తి మొత్తమును డిమాండు డ్రాఫ్టు రూపములోను,

(2) రు. 5000లు (బదులేల రూపాయలు మాత్రము) డిమాండ్ డ్రాఫ్టు రూపములోనూ పిగతా మొత్తము బ్యాంకు గ్యారంటీ రూపములోనూ,

(3) టెండరు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు వద్ద శాశ్వత డిపాజిట్టుగా రు. 25000 — (ఇరవై అయిదు వేలు రూపాయలు మాత్రము) ధరావత్తు చెలించడము ఇటువంటి టెండరర్లు ప్రతి టెండరుకు వేర్వేరుగా ధరావత్తు చెల్లించ నవసరం లేకుండా పరిశీలించబడుదురు.

6. లోయర్ సీలేరు ప్రాజెక్టు వాల్తేరు — విజయవాడ సెక్షన్ మీద వర్షీపట్నం రోడ్డు రైల్వేస్టేషన్‌కు 185 కిలో మీటర్ల దూరములో గలదు.

7. కావలసిన యితర సమాచారమును చీఫ్ ఇంజనీర్ వారి ఆఫీసు (సివిల్), ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—4 నుండియు లేక సూపరింటెండింగ్ ఇంజనీర్ వారిఆఫీసు, పవర్ కెనాల్ సర్కిల్ సీలేరువారి ఆఫీసు నుండియు ఆఫీసు పని వేళలలో పొందవచ్చును.

చీఫ్ ఇంజనీర్ (సివిల్)
పి. పి. ఎస్. ఇ. బోర్డు.
విద్యుత్‌సౌధ, హైదరాబాద్—4.

ది ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు స్కూల్

నెం. 40, వెంకటనారాయణ రోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు—17.
ఇంగ్లీషు మీడియం. 2nd లాంగ్వేజ్: తెలుగు, తమిళం, హిందీ.
L. K. G. To Standard VII
అనుభవము, అర్హతగల ఉపాధ్యాయులచే పాఠ్యబోధన.

పరీక్ష గృహపాఠ్యములలో గూడిన "బోర్డులు" స్కూలులోనే కలదు.

స్కూలు 9—6—71 నుండి తెరువబడును. ఇప్పుడు ఎడ్మిషన్స్ జరుగుచున్నవి. గమనిక: ముందుగా మీ సీట్లను రిజర్వుచేసికొని, అశాంతంగము కలుగకుండా జాగ్రత్తకొన ప్రార్థన.

మీ బాలలు "ఆక్స్‌ఫర్డ్" బాలలు గానియ్యండి!

Rajis OE. 1.

కౌకలలో పరుగులు రవాణా చేయువారికి నోటీసు

ఇదివరలో మేము 1971 జనవరి 15 మరియు 26 తేదీలలో పత్రిక నోటీసులందు, అందులోను ముఖ్యముగా టెండర్ నోటీసునందు 1971 ఏప్రిల్ 1 వ తేదీనుండి కౌకల్లో రవాణా వాళ్ళకు పారితోషికంగా 15 శాతం వరకు పెరుగగలదని మేము తెలియజేసియుంటిని కాని కర్షక కలతులతో జరిగిన సంప్రదింపుల ఫలితంగా పరుగు సమాలోచనమునందలి సుస్థిరత్వాతావరణమునకు భంగకరముగా టెండరు కైక్రింద యిటీవల ప్రకటించిన రేట్లు పెరుగుదలను తొలగించవలసి వస్తున్నందున, పారితోషిక పెరుగుదల లుజుమానా 12.5 శాతము వరకే తగించబడినది మరియు, మరియు పరుగు పెరుగుదల 1 జూలై 1971 తేది నుండి మాత్రమే అమలునకు తేబడునట్లు, నాలుగవ పరుగుకూడ తగ్గించబడినది గమనించుటకు కోరుచున్నాము.

జపాన్/ఆస్ట్రేలియన్ & పర్షియన్ గల్ఫ్/జపాన్ కాన్ఫరెన్స్

— తేది 5 మే 1971 —

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం

ప్రకటన

No 598/ACAD 1/71—3 dated 5-5-1971

1970-71 విద్యాసంవత్సరమునకు బి.ఎస్‌సి. (హోమ్‌సైన్స్) డిగ్రీ కోర్సులో ప్రవేశము

హైదరాబాద్—22 హోమ్‌సైన్సు కళాశాలలో బి. ఎస్‌సి (హోమ్‌సైన్సు) ఇంటిగ్రేటెడ్ కోర్సు మొదటి సంవత్సరం తరగతులలో ప్రవేశము నిమిత్తము నిర్ణీత ఫారములలో స్త్రీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

పై కోర్సులో ప్రవేశముకొరకు దరఖాస్తుఫారములు, ప్రాస్పెక్టసులను రు. 2—00 లను స్వయంగా చెల్లించిగాని, లేక మనిఆర్డరు చేసిగాని రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయవిశ్వవిద్యాలయం, కాంపీఛీన్, దిలకుష, సోమాజిగూడ, హైదరాబాద్—4వారినుండి పొందవచ్చును. దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసులు పోస్టుద్వారా తెప్పించుకొనదలచిన అభ్యర్థులు తమ పూర్తి చిరునామాను, మరియు ఏ కోర్సుకు దరఖాస్తు ఫారములు కావలసినది స్పష్టంగా మనిఆర్డరు కూపను మీద వ్రాయవలెను.

బి.ఎస్‌సి (హోమ్‌సైన్సు) డిగ్రీ ఇంటిగ్రేటెడ్ కోర్సు మొదటి సంవత్సరం తరగతిలో ప్రవేశమునకు అర్హతలు

(ఎ) ఈ క్రింద తెలిపిన సబ్జక్టులలో ఏదేని రెండింటితో పి. యు. సి. లేక హెచ్. ఎస్. (ఎం.పి) ఎస్ పి లేక హెచ్ ఎస్ ఎం పి ఎస్.ఎల్ పి లేక వీటికి సమానమైన పరీక్షను ఉత్తీర్ణులై యుండవలెను.

బి. ఎస్‌సి (హోమ్‌సైన్స్): (1) ఫిజికల్ సైన్సస్ (2) బయాలాజికల్ సైన్సస్ లేక నాచురల్ సైన్సస్ (3) హ్యూమన్ లాండ్ ఆర్ట్స్ లేక డొమెస్టిక్ సైన్స్, (4) మాథెమాటిక్స్.

(బి) సెడ్యూలు కులములు మరియు సెడ్యూలు తెగలకు చెందిన వారు మినహా యితర వర్గములకు చెందిన అభ్యర్థులు ఈ కోర్సులో ప్రవేశము కోరుతున్నట్లయితేవారు అర్హతకు నిర్ణయించిన పరీక్షను ఒక దఫాలో ఉత్తీర్ణులైయుండి, అప్పటికే సబ్జక్టులలో సగటున 45 శాతంకు తక్కువ లేకుండా మార్కులు పొందియుండవలెను.

(సి) సెడ్యూలు కులములు, సెడ్యూలు తెగలకు చెందిన అభ్యర్థులు ఈ కోర్సుకు దరఖాస్తుచేస్తున్నట్లయితేవారు అర్హతకు నిర్ణయించిన పరీక్షను ఒకదఫాలోనే ఉత్తీర్ణులై అప్పటికే సబ్జక్టులలో సగటున 40శాతంకు తక్కువ లేకుండా మార్కులు పొందియుండవలెను. సెడ్యూలుతెగలకు చెందిన అభ్యర్థులు పరీక్షలను ఒకటికంటే హెచ్చు దఫాలలో ఉత్తీర్ణులైయుండి అప్పటికే సబ్జక్టులలో 40 శాతంకు తక్కువ లేకుండా మార్కులు పొందియున్నవారు ప్రవేశమునకుఅర్హులగుదురు.

(డి) బి. ఎస్‌సి (హోమ్‌సైన్స్) మొదటి సంవత్సరం తరగతిలో 5 సీట్లు, ఎస్. ఎస్. ఎల్.సి. లేక సమానఅర్హత పొందిన తర్వాత కనీసం రెండు యేండ్ల తాలూకరిమితికి తక్కువ లేకుండా జీతాలు పొంది డొమెస్టిక్‌సైన్స్‌లో డిప్లొమా పొందిన అభ్యర్థులకు కేటాయించబడును.

సక్రమముగా పూర్తిచేసిన దరఖాస్తులు 5—6—1971 తేదిలోగా రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారికి పంపవలెను. గడువు తేదికి తర్వాత వచ్చిన దరఖాస్తులు పరిశీలించరు.

గమనిక:—బి. ఎస్‌సి. (హోమ్‌సైన్సు) కోర్సులోమొత్తం సీట్లలో కనీసం 35 శాతం సీట్లు తెలంగాణా ప్రాంతము నుండివచ్చు అభ్యర్థులకు కేటాయించబడును.

జి. వెంకటరత్నం,
రిజిస్ట్రార్.

హైదరాబాదు—4

1971—72 సం.నకు మాస్కోయందలి పీపుల్స్ ఫ్రెండ్‌షిప్ (పేట్రిస్ లుమంబా) యూనివర్శిటీయందు ప్రవేశము

1971—72 సం.లో మాస్కోయందలి పీపుల్స్ ఫ్రెండ్‌షిప్ (పేట్రిస్ లుమంబా) యూనివర్శిటీయందు డిప్లొమా/పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులందు ప్రవేశము పొందుటకై అవివాహితులైన అవివాహితురాండ్రు భారతీయులు, ఇండియా పౌరులు లేక యు. ఎస్. ఎస్. ఆర్. పౌరులు, సిక్కిం జాతీయులు ప్రవేశము పొందుటకై దరఖాస్తులు చేయగోరదగ్గవారి.

సీట్ల సంఖ్య:—25

డిప్లొమాను సంబంధించిన విషయములు:— మెషిన్ బిల్డింగ్, పవర్ మెషిన్ బిల్డింగ్, జియాలజీ మరియు వోర్ డిపాజిట్స్ తెలిసికొనుట, గట్టి బరువు సంబంధములు (త్వర్యుల, పీజిక్సు. కెమిస్ట్రీ, మేథమేటిక్స్, మెడిసిన్, అగ్రోనమీ, రష్యా భాష మరియు సాహిత్యము, అంతర్జాతీయ న్యాయ శాస్త్రము, ఎకనమిక్సు మరియు ప్లానింగ్.

వయస్సు: (i) నెలకు ఎనభైనుండి తొంబై వరకు రూబుల్స్ (రూ. 666 నుండి రూ. 759 వరకు మనూరుగా) స్టయిఫండ్ (ii) ఉచిత నివాస వసతి. (iii) న్యూఢిల్లీ నుండి మాస్కో వరకు రాను పోను ఉచిత ప్రయాణ ఖర్చులు.

కాలపరిమితి: మెడిసిన్‌కు అరు (6) సంవ్సరాలు (2) సంవ్సరాలు, రష్యా భాష మరియు సాహిత్యమునకు వాటికు (4) సంవ్సరాలు, ఇతర విషయములకు అయిదు (5) సంవ్సరాలు. రష్యా భాష మరియు సాహిత్యమునకు తప్ప యితర విషయములన్నింటికి యివ్వబడిన కాల పరిమితిలో ఒక వంతు రష్యా భాష నేర్చుకొనుటలో గడచిపోవును.

వయస్సు:— 1—9—1971 నాటికి పదిహేడు మరియు యిరవై మూడు సం.ల మధ్య నుండవలెను.

అర్హతలు:— (ఎ) అంతర్జాతీయ న్యాయశాస్త్రం, ఎకనమిక్సు & ప్లానింగ్, మరియు రష్యా భాష & సాహిత్యము.

తగు క్రింద పేర్కొనిన పదవులందు వానికి ఎదురుగా తెలుపబడిన విషయములలో హయ్యర్ సెకండరీ/ఇంటర్మీడియట్/పి. యు. సి. లేక అందుకు సమానమైన పరీక్షలందు మొదటి తరగతిలో ఉత్తీర్ణులై యుండవలెను.

పదువవలసిన కోర్సులు	తీసికొన్న విషయములు
మెషిన్ బిల్డింగ్ పవర్ మెషిన్ బిల్డింగ్ జియాలజీ అండ్ ప్రాస్పెక్టింగ్ ఆఫ్ బోర్ డిపాజిట్స్ మైనింగ్ ఆఫ్ సాల్ట్ వర్క్స్ కన్‌స్ట్రక్షన్ ఫిజిక్స్ అండ్ కెమిస్ట్రీ మేథమేటిక్స్ మెడిసిన్ అగ్రోనమీ	ఫిజిక్స్, కెమిస్ట్రీ అండ్ మేథమేటిక్స్. ఫిజిక్స్, కెమిస్ట్రీ అండ్ జియాలజీ (లేక) ఫిజిక్స్, బాటనీ అండ్ జువాలజీ (లేక) కెమిస్ట్రీ, బాటనీ అండ్ జువాలజీ.

(బి) అంతర్జాతీయ న్యాయశాస్త్రము మరియు ఎకనమిక్స్ అండ్ ప్లానింగ్:—

హయ్యర్ సెకండరీ / ఇంటర్మీడియట్ / పి. యు. సి. లేక అందుకు సమానమైన పరీక్షను ఈ క్రింద వివరించిన పద్ధతిన మూడు సబ్జక్టులలో మొదటి తరగతిలో ఉత్తీర్ణులై యుండవలెను.

ఎకనమిక్సు, హిస్టరీ, జాగ్రఫీ అండ్ మేథమేటిక్స్.

(సి) రష్యా భాష మరియు సాహిత్యము:

రష్యా భాషయందు తగినంత ప్రవేశములో హయ్యర్ సెకండరీ / ఇంటర్మీడియట్ / పి. యు. సి. లేక అందుకు సమానమైన యితర పరీక్షయందు మొదటి తరగతిలో ఉత్తీర్ణులై యుండవలెను.

గమనిక:— 1971 ఏప్రిల్ / మే లలో జరుపబడు హయ్యర్ సెకండరీ / ఇంటర్మీడియట్ / పి. యు. సి. ఆఖరు పరీక్షలు వ్రాయబోవు అభ్యర్థులు దరఖాస్తు చేయుటకు అనర్హులు.

ఇదివరకే మాస్టర్స్ డిగ్రీ / బాచలర్స్ డిగ్రీ పొందియున్నవారు లేక మాస్టర్స్ డిగ్రీ చదువుచున్నవారు లేక వృత్తులలో డిగ్రీ లేక డిప్లొమా కోర్సులు చదువుచున్నవారు దరఖాస్తు చేయుటకు అనర్హులు.

పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువులు: డిప్లొమా కోర్సులక్రింద తెలుపబడిన ఆయా సబ్జక్టులకుతెలిసినవిద్యలందుపొందవచ్చును.

కాలపరిమితి:— మూడ

నారాయణపూర్ వద్ద పాక్ సైన్యాల కాల్పులు

భారత్ సరిహద్దులలో కవ్వింపు చర్య

అగర్తలా, మే 9 అబ్బురాను దగ్గర త్రిపురాలో నారాయణపూర్ వద్ద భారత సరిహద్దులపై పాకిస్తాన్ సైన్యాలు మెషిన్ కాల్పులు జరిపాయి. కేంద్రపాలిత ప్రాంతంలోని సరిహద్దు ప్రాంతాలలో పాక్ సైన్యాలు జరుపుతున్న కవ్వింపు చర్యలలో యిదొకటి.

కాల్పుల వల్ల జరిగిన నష్టం యింకా అంచనా వేయలేదు.

త్రిపుర, పశ్చిమ బెంగాల్ పెద్దుగా పర్యటనలు సరిహద్దు ప్రాంతాలలో పాకిస్తాన్ సైన్యాలు కాల్పులు జరిపాయి.

ఉమ—ఆకేరాల మధ్యలో రాజపూర్ గ్రామం వద్ద నిముక్తి సైన్యాలు పాక్ సేనలపై తీవ్రంగా దాడి చేశాయి. పాక్ సైన్యాలు ముకుంజవేశాయి. శివారు గ్రామం ముక్తిపాజ వశమైంది.

సైన్యాలు పలాయనం చిత్తగించగానే పాకిస్తాన్ సైన్యాలు వదలి వెళ్లిన కొన్ని ఆయుధాలు, మెషిన్‌గన్, తుపాకి గుండ్లు విముక్తిపాజ స్వాధీనం చేసుకుంది.

ఆకేరా ఉపరంగంలో కొన్ని గ్రామాలలో తీవ్ర పోరాటం యింకా కొనసాగుతున్నది. అగర్తలా సరిహద్దుల వద్ద ఈ వరి సైన్యానకు కాల్పుల ధ్వనులు వినవస్తున్నాయి.

పాకిస్తాన్ వారుగాని, ఇతర రాజ్యాల వారుగాని భారత సరిహద్దులను అతిక్రమిస్తే భారత్ తగు చర్య తీసుకుంటుందని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ మొయినుల్ హక్ చౌధురి హెచ్చరించారు.

దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయని మంత్రి చెప్పారు. త్రిపురలోని శరణార్థుల శిబిరాలను కొన్నింటిని మంత్రి సందర్శించారు. సరిహద్దుల వెంట సమస్త వేలాది స్త్రీ పురుషులు శిశువులకు తోడ్పడులేనిదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సరిహద్దుల వెంట త్రిపురకు వచ్చిన శరణార్థులు నాలుగు లక్షలకు పైగా ఉన్నారు. వీరిలో 1.5 లక్షల మంది శిబిరాలలో ఉంటున్నారు.

భవన నిర్మాణ పరికరాలు, సుదారాలు, ట్రక్కులు వాగ్దానాలు శరణార్థుల కోసం త్రిపుర ప్రభుత్వానికి త్వరగా అందచేయడం జరుగుతుందన్నారు.

వారికి భారతీయ పౌరసత్వం యిస్తారా అనివ్రశ్నించగా వారుకేవలం పాకిస్తాన్ సైన్యాల దురాగతాల నుండి తప్పించుకుని బయటకు వచ్చారన్నారు. వారు అక్కడ పోరాటంలో విజయంసాధించగానే తిరిగి అక్కడకు వెడతారు. అవసరమైతే వారికి భారతీయ పౌరసత్వం యిచ్చి సమర్థిస్తారు.

పాకిస్తాన్ గూడచారులు భారత భూభాగంలో రాకుండా జాగ్రత్తగా చూడవలసిన అవసరం కలదన్నారు.

నిరుద్యోగ నివారణకు త్రిపురలో కొన్ని పరిశ్రమలు నెలకొల్పడానికి కొన్ని చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీ పాక్ చౌధురి సూచించారు.

త్రిపురలోని అఖ్వూరా సబ్‌డివిజన్ అంతా కూడా పన్ను విమోచన రేటులకు పాక్ సేనలకు మధ్యలో నలిగిపోతోంది. పాకిస్తాన్ సైన్యం కురిపించిన గుండ్ల వర్షం వల్ల కొన్ని గుండ్లు వచ్చి అగర్తలా నివాసాశ్రయం సమీప ప్రాంతంలో పడ్డాయి.

పాక్ సైన్యాధిపతి రావల్పిండి రాక

న్యూఢిల్లీ, మే 9 పాకిస్తాన్ సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ అబ్దుల్ హమీద్ ఖాన్ తూర్పు పాకిస్తాన్‌లో 12 రోజులపాటు పర్యటించిన అనంతరం నిన్న రావల్పిండికి తిరిగి వచ్చారు.

ఎన్. జి.వో.ల సమ్మెకు వివిధ కార్మిక సంఘాల మద్దతు

జంటనగరాల్లో సభలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9: సమ్మెచేస్తున్న ప్రభుత్వోద్యోగులపట్ల కార్మికసంఘాల సంఘీభావం వ్యక్తం చేస్తూ హైదరాబాద్, సికిందరాబాద్, బాల నగరాలలో కార్మిక సంఘాలు, ఉద్యోగుల సమితి మండలి విజ్ఞప్తిపత్రాలను రింపుకుని సభలు జరిగాయి. సంప్రదింపుల జరపకుండా ప్రభుత్వం అవమరిస్తున్న అసమంజస వైఖరిని ఈ సభలలో విమర్శించడం జరిగింది. ఎ. ఐ. టి. యు. సి., హెచ్. ఎం. ఎస్., సి.ఐ. టి. యు., హెచ్. ఎం. పి. లకు చెందిన కార్మిక సంఘాలన్నీ మే 12 న సమ్మె జరపనున్నట్లు ప్రకటించబడింది. సంప్రదింపుల ద్వారా పరిష్కారానికి వచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసేందుకు ఈ లోపున పోరాటాలు జరపవలసిందిగా వర్తకులను కోరడం జరిగింది.

సుల్తాన్‌బజార్ క్లాక్‌టవర్ వద్ద జరిగిన సభకు అధ్యక్షత వహించిన శ్రీ అప్పలాలోక్ రావు మాట్లాడుతూ, సంప్రదింపుల ద్వారా సమంజసమైన పరిష్కారం కుదుర్చుకోవాలని సమితి మండలులు రెండూ విజ్ఞప్తిచేస్తూనే వున్నారని కాని సమ్మెకు ముందు, ఆ తర్వాత కూడా పరిష్కార ప్రయత్నాలకు దెబ్బతీసింది ప్రభుత్వం ప్రధానంగా ముఖ్య మంత్రి అని అన్నారు.

డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ప్రసంగిస్తూ సంప్రదింపులు ప్రారంభించేటట్లు పత్రికా ప్రకటనల పరంపర ద్వారా ప్రజలను పెడదోవ పట్టించడానికి ప్రభుత్వం విఫల యత్నం చేస్తున్నందుకు నిరాశం ప్రకటించారు.

శ్రీయుతులు బి. ఎస్. రెడ్డి (మార్క్సిస్ట్ ఎం. పి.) దామోదర్ (ఆంధ్రప్రదేశ్ కేంద్ర ప్రభుత్వోద్యోగుల మండలి కార్యదర్శి) టి. హెచ్. చారి (జీవితబీమా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు), పరమేశ్వరరెడ్డి (ఎన్. ఎన్. పి.), వి. మాధవరావు (హెచ్. ఎం. ఎస్.) ఇ. వి. పద్మనాభన్ (మాజీ నగర పాలక సంఘం సభ్యుడు) సమ్మెకు తమ సంఘాలమద్దతును పునరుద్ఘాటిస్తూ ప్రసంగించారు.

జీవితబీమా సంస్థ ఉద్యోగులు మే 12 న ఎన్. జి. ఓ. లకు మద్దతుగా ఒక గంటసేపు సమ్మె చేయగలరని ప్రదర్శనలు జరుపుతారని జీవితబీమా సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తెలిపారు.

22 మంది అరెస్టు

ప్రభుత్వ ముద్రణాలయానికి, వైద్య శాఖకు చెందిన 22 మందిని ఉద్యోగులు నిషేధపుటుత్తర్వులను ధిక్కరించి చర్మిపార్ నుంచి ఊరేగింపు ప్రారంభించగా అప్జల్ గంజ్‌లో వారిని అరెస్టు చేయడం జరిగింది. వైద్య ఉద్యోగులకు శ్రీ జంగయ్య, ప్రెస్ కార్మికులకు శ్రీ బలరాజు నాయకత్వం వహించారు.

2500 మందితో పబ్లిక్ గార్డెన్స్ నుంచి జరిగిన ఊరేగింపునకు ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యు. పి. ఎస్. శాస్త్రి, కార్యదర్శులు శ్రీ కె. లక్ష్మణమూర్తి, శ్రీ వి. సుగుణభూషణరావు నాయకత్వం వహించారు. నిషేధపుటుత్తర్వులకువిరుద్ధంగా ఊరేగింపు జరిగిన అనంతరం కోటి వద్ద శ్రీ కె. లక్ష్మణమూర్తి, శ్రీ మహమ్మదీషరీఫ్‌లను కస్టడీలోకి తీసుకోడం జరిగింది.

ఒకే రాకెట్‌తో ఎనిమిది ఉపగ్రహాల ప్రయోగం

రష్యా కృషి : టాస్ వెల్లడి

మాస్కో, మే 9: సోవియట్ యూనియన్ తన కాస్మోస్ రోదసీ పరిశోధనా కార్యక్రమంలో భాగంగా ఒకే రాకెట్‌లో ఎనిమిది కృత్రిమ భూతపగ్రహాలను అంతరిక్షంలోనికి పంపినట్లు టాస్ వార్తాసంస్థ నేడు వెల్లడించింది.

ఒకేసారి ఎనిమిది ఉపగ్రహాలను రష్యా రోదసిలోకి పంపించడం ఇది రెండవసారి. ఈ ప్రయోగం నిన్న జరిగింది. ఎనిమిది ఉపగ్రహాలు భూమికి 875 నుంచి 951 మైళ్ల ఎత్తున గంటా 55 నిమిషాలకు ఒకసారి భూమిని పరిభ్రమిస్తున్నాయని టాస్ వివరించింది.

కాశ్మీర్ ప్రజలకు స్వాతంత్ర్యం

— షేక్ అబ్దుల్లా దీక్షాకంకణం

హైదరాబాద్, మే 9 : 50 లక్షల మంది కాశ్మీర్ ప్రజలకు స్వాతంత్ర్యం, గౌరవం సంపాదించడానికి తాను ప్రతిన బూనానని షేక్ అబ్దుల్లా నిన్న రాత్రి యిక్కడ పేర్కొన్నారు.

తమ భవిష్యత్తు ఏవరు అణచి వేయలేరని ఆయన ఇన్సానీ బిరదారీ స్థానిక విభాగంవారి సమావేశంలో పేర్కొన్నారు.

శ్రీ బదరుద్దీన్ త్యాబ్జీ అధ్యక్షత వహించారు. తాను ఏవాదినని భారత్ భావిస్తే అది తప్పుకాగలదని షేక్‌అబ్దుల్లా చెప్పారు. సత్యమే తమకు బలంగా గలదని దాని ముందు ఏ ఇతర శక్తి కూడా నిలవలేదని అన్నారు.

తమను ఇంగ్లండు లేక రష్యా లేక అమెరికా లేక చైనాల ఏజంటుగా చిత్రిస్తున్నారని, అయితే తాము కాశ్మీరీయుల ఏజెంటులమని ఆయన అన్నారు.

తమను గురించి భారతీయుల అనుమానాలు ఏవి అయినా, తనను తాను సమర్థించుకోకుండా ఎవరికి కూడా శిక్ష విధించ లేమన్నారు. తాము తమ అభియోగాన్ని ప్రధానికైనా, సుప్రీం కోర్టుకు గాని విన్నవించడం లేకుండా 60 కోట్ల భారతీయులకు విన్నవించదలచామన్నారు. మతాతీత విధానం గల నాయకత్వంలో కాశ్మీరీయులకు సిద్ధాంతపరమైన సమిహితత్వం కలదన్నారు.

అయితే మత ప్రాతిపదికపై భారత దేశాన్ని భారత, పాకిస్తాన్‌లుగా విభజించడం జరిగింది. భారత్‌లో ఉండాలా పాకిస్తాన్‌లో ఉండాలా లేక వేరొక మార్గాన్ని అనుసరించాలా అన్నది కాశ్మీరీయులు చూచుకోవలసి ఉందన్నారు. ప్రజల స్వయం నిర్ణయ హక్కును రక్షించడానికి తమ సైన్యాలు కాశ్మీరులోకి వెళ్లాయని భారత్ చెబుతూనే వచ్చింది. అయితే నేడు ఆ హక్కును గురించి మాట్లాడడం దేశద్రోహమై పోయిందన్నారు.

హిందువులకు ముస్లింలకు మధ్య అపనమ్మకం సంపాదించబడ్డాయన్నారు. భారత పాకిస్తాన్‌ల మధ్య కూడా అపనమ్మకం పెరగబడ్డాయన్నారు. ఈ ఉభయ దేశాలు కూడా ఆయుధాల సేకరణకు ఎక్కువ ధనాన్ని వెచ్చిస్తున్నాయన్నారు. ఈ రెండు దేశాలు అగ్ర రాజ్యాలకు ఉపగ్రహాలుగా ఉన్నాయి. ఉపఖండంలోని ప్రస్తుత పరిస్థితికి ఎవరిని నిందించి ప్రయోజనం లేదు. ప్రజలే నిందించుకోవాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలు తెలివి తేటలతో ఉండాలని షేక్ అబ్దుల్లా అన్నారు.

షేక్ అబ్దుల్లా సరిగ్గా 11.30 గంటలకు పైకిదగ్గరకు వచ్చారు. అల్లాహో అక్బర్ అనే నినాదాలమధ్య ఆయన గంటకు పైగా ప్రసంగించారు.

పండిత జవహర్‌లాల్‌నెహ్రూ, మౌలానా అజాద్ ప్రభృతులతో కలసి కాంగ్రెస్ మహాసభలో సాధ్యమైనదానికి 18 ఏండ్ల క్రితం తాను హైదరాబాద్ నగరాన్ని సందర్శించానని శ్రీ అబ్దుల్లా చెప్పారు. పోలీసు చర్య జరిగిన కొద్ది రోజులకే తన పర్యటన సంభవించిందన్నారు. రాష్ట్రంలోని ముస్లింల ఇక్కట్లను తెలుసుకుని తాను చాలా వ్యథ చెందానని, అధికారంలో వున్నవారికి ఆ సంగతి నివేదించానని ఆయన అన్నారు.

ఈ నాడు మజ్లిస్ ఇత్తిహాదుల్ ముస్లిమీన్ (ప్రతినిధి ఒకరు తనను ఢిల్లీలో కలుసుకుని తాము ఏర్పాటు చేసే మిలాద్ సమావేశంలో ప్రసంగించ వలసిందిగా కోరారని, తాను ఇదివరకే తమిల్‌మిలాద్ వారిచేత ఆహ్వానించబడి నందువల్ల తమిల్—ఇ—మిలాద్ ఆమోదం లేకుండా మరొకరి ఆహ్వానాన్ని ఆమోదించడం భావ్యం కాదని అందుచేత తాను మిలాద్ సభలో ప్రసంగించవలసిన సమాధానపెచ్చానని ఆయన అన్నారు. తమిల్—ఇ—మిలాద్ వారిని కలుసుకుని కార్యక్రమాన్ని నిర్ణయించ వలసిందిగా తాను ఆ ప్రతినిధికి సూచించానని కాని ఆ పెద్దమనిషి తమకు ఏమీ చెప్పలేదని ఈ ముభావం వల్ల రెండు సంస్థల సిద్ధ్యైరం ఉన్నదన్న అభిప్రాయానికి తాను వచ్చానని ఆయన చెప్పారు. అన్నైక్యత ముస్లింలకు హానికరమని అందుచేత విభేదాలను విస్మరించాలని మజ్లిస్ ప్రతినిధులకు తాను సలహా ఇచ్చానన్నారు. తాను హైదరాబాద్ వెళ్ళగానే రెండు సంస్థల ప్రతినిధులను పిలిచి విభేదాలను రూపుమాపడానికి కృషి చేయగలనని కూడా తాను వారికి చెప్పనన్నారు.

తాను హైదరాబాద్ రాగానే మజ్లిస్ ప్రతినిధులు ఇవతల సంస్థ పట్ల వైరం వల్ల తనను చూడడానికి రాలేదని భావించా

తారు.

తాను ఏ పని, దానితో తన బదులు ఒక పెలాటలోకు మార్చానని, మజ్లిస్ ప్రతినిధుల కోసం అక్కడ చాలా సేపు వేచివున్నానని ఆయన అన్నారు. నిన్నటి మధ్యాహ్నం జరిగినటువంటి అల్లర్లు ఎవరికీ ప్రయోజనదాయకం కానని ఆయన అన్నారు.

మద్రాసు—హవురాల మధ్య ప్రత్యేక రైళ్ళు

వేసవి రద్దీ తగ్గింపు దృష్టి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9: హవురా—మద్రాసుమధ్య వేసవిసెలవులలో ప్రయాణీకులరద్దీ తగ్గించేటందుకు మొదటి, మూడవ తరగతి పెట్టెలు, మూడవ తరగతి స్లీపరు కోచిలతో విజయవాడ మీదుగా మే, జూన్‌నెలలో ప్రత్యేక రైళ్లు నడుపబడతాయని దక్షిణ మధ్యరైల్వే వారు ప్రకటించారు.

ఈ ప్రత్యేక రైళ్లు హవురాలో ఉదయం పది గంటలకు మే నెల 8, 14, 22 తేదీలలోను, జూన్ నెలలో 15, 23 తేదీలలోను బయలుదేరతాయి. మూడవ రోజు ఉదయం 5 గంటలకు మద్రాసు చేరుకుంటాయి. మద్రాసులో ఈ రైళ్లు రాత్రి 10.30 కి మే నెలలో 10, 16, 24 తేదీలలోను జూన్ నెలలో 12, 19 తేదీలలోను బయలుదేరి మూడవ రోజు మధ్యాహ్నం 3.10 క, హవురా చేరుకుంటాయి.

రాజధానిలో నగరంలో

సైకిళ్ళ దొంగ అరెస్టు

హైదరాబాద్, మే 9: రాజధానిలో సైకిల్ దొంగతనాల సందర్భంగా సలాప్ ఔస్‌అహ్మద్ అను పాత నేరస్తుని నగర నేరనిరోధక శాఖ పోలీసు వారు నిన్న అరెస్టు చేశారు.

మైసారమ్ నివాసి సలాప్‌కు సైకిళ్లు మరమ్మతు చేసే స్వంత దుకాణం వుంది. దుకాణం పేరులో ఇతడు సైకిల్ విడిభాగాలు దొంగిలిస్తున్నాడని ఆరోపణ. సమాచారాన్ని సరించి బజార్‌ఘాట్ వద్ద పోలీసులు అతడిని కస్టడీలోకి తీసుకున్నారు. అతని వద్దనుంచి నాల్గు సైకిళ్లు, లెక్కలేనన్ని విడిభాగాలు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. మాధవరెడ్డి, శ్రీ ఎన్. ఎల్. ఇసీరుద్దీన్, ఈ నేరస్తుని విషయంలో శ్రీ ఎన్, ఎన్. మూర్తి, శ్రీ జయపాల్‌రావు ల పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



విజయవాడ పాలిటెక్నిక్‌లో ఆటోమోబైల్ ఇంజనీయరింగ్

1972 జులై నుండి ప్రారంభం కానున్నట్లు

సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు ప్రకటన

విజయవాడ, మే 9: విజయవాడ పాలిటెక్నిక్ కళాశాలలో ఆటోమొబైల్ ఇంజనీయరింగ్ కోర్సును 1972 జులై 1 నుండి ప్రారంభం చేయటం జరుగుతుందని ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు శ్రీ టి. ఆర్. దాసు నేడు యిక్కడ ప్రకటించారు.

ఆ కోర్సు నిర్వహణకు అవసరమైన ప్రత్యక్ష అనుభవం సాధించటానికి అధ్యాపకులకు రాబోయే జులై నుండే శిక్షణ ప్రారంభం కాగలదని కూడా ఆయన పేర్కొన్నారు. ఒక సంవత్సర కాలం యీ శిక్షణ జరగగలదని యీ శిక్షణ కాలంలో పాలిటెక్నిక్ కళాశాల వారిచ్చే వేతనం కాక ప్రభుత్వం నెలకు 150 రూపాయలు అదనంగా యివ్వగలదని కూడా శ్రీ దాసు వివరించారు.

విద్యార్థులందరికీ ప్రత్యేక అనుభవం సాధించుకోటానికి యిటువంటి కోర్సులు యిప్పుడు ప్రారంభిస్తున్నారు.

ఈ సంవత్సరం జులై 1 నుండి హైదరాబాదు పాలిటెక్నిక్ కళాశాలల్లో ఎలెక్ట్రికల్, మెషిన్, బిల్డింగు కోర్సు, విద్యుచ్ఛక్తి నిర్వహణ విభాగం పారిశ్రామిక ఎలెక్ట్రానిక్స్, రేడియో నిర్మాణము, రేడియో పరికరాల ఉత్పత్తి కోర్సులు ప్రారంభం అవుతాయని శ్రీ దాసు వివరించారు.

అలాగే విశాఖపట్టణంలో కెమికల్ ఇంజనీయరింగ్, కమర్షియల్ ప్రాక్టీసింగ్ కోర్సులు అనంతపురంలో ఆటోమొబైలు కోర్సు, తిరుపతిలో కమర్షియల్ ప్రాక్టీసింగులో డిప్లమా కోర్సు యీ జులై 1 నుండి ప్రారంభం అవుతాయని ఆయన ప్రకటించారు.

ముందుగా పనిచేసే ఉద్యోగ అవకాశాలు వున్నాయో లేవో ముందుగా తెల్సుకోవడే యుక్తమంటు పాలిటెక్నిక్ కళాశాలల్లో గాని, ఇంజనీయరింగ్ కళాశాలల్లోగాని ఏకోర్సు కూడా ప్రవేశపెట్టబడదని అది ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టం చేశారు.

ద్విజాతి సిద్ధాంతం

శ్రీ లక్ష్మీనరసయ్య అభిభాషణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9: మత విద్వేషం ఆధారంగా ముస్లిం లీగుచే ప్రతిపాదిత మైనట్టి ద్విజాతి సిద్ధాంతం, ఇప్పుడు పనికిలేదిగా ఋజువైయుండనే, బంగ్లాదేశ్‌లోని ముస్లిములకు ప్రమ తొలగి పోయిందనిర్మాత్మ రవాణాశాఖ మంత్రి డాక్టర్ ఎమ్. ఎల్. లక్ష్మీ నరసయ్య పేర్కొన్నారు.

డాక్టర్ లక్ష్మీ నరసయ్య రాష్ట్ర సౌశీల్య యువజనదళం (స్టేట్ క్యారక్టర్ యూత్ సార్స్) ప్రధాన సలహాదారుగా కూడా వున్నారు. ఈ దళానికి చెందిన ఆల్వాల్, ఎ. పి. ఆర్. టి. సి. స్టోర్సు డివిజన్ విభాగాల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ కాందిశీకులపట్ల విధికి ఈ సౌశీల్య యువజనదళం విభాగాలద్వారా ఉపశమనం విరాళం అందించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

యువజన దళం విభాగాలు తక్షణమే ఉపాధి కల్పనకు సహాయంగా వుండే కార్యక్రమాన్ని చేపట్టాలని మంత్రి సూచించారు.

ఈ సంస్థ ప్రథమ వార్షికోత్సవమును జూలైలో జరుపుటకు సమావేశం నిర్ణయించింది. ఆ సందర్భంలో ఒక సావనీరును విడుదల చేస్తారు.

డాక్టర్ లక్ష్మీనరసయ్య అధ్యక్షులుగాను వ్యాసుమూర్తి, శ్రీ గోపాలరావు ఎక్సైజు, శ్రీ కె.వి.వి. సుబ్రహ్మణ్యం, శ్రీ అక్కిచేని వాగీశ్వరరావు, శ్రీ బుద్ధిశాల్‌గుప్తా, శ్రీ ఎమ్. ఎ. జస్వంతరావు, శ్రీ జి. వి. కె. మూర్తి, శ్రీ పి. వి. రామకృష్ణ రావు, డాక్టర్ హనన్

మిగతా 1వ కాలంలో

బంగ్లాదేశ్ శరణార్థుల సమస్య పరిష్కారానికి సత్వర సహాయం

ప్రధాన మంత్రికి అయిదు తూర్పు రాష్ట్రాల ముఖ్యమంత్రుల విజ్ఞప్తి : ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, మే 9 : పశ్చిమ బెంగాల్ అస్సాం, బిహార్, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిన్న సాయంకాలం ఇక్కడ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో సమావేశమై బంగ్లాదేశ్ నుంచి తమ ప్రాంతాలకు వచ్చి పడుతున్న శరణార్థుల వల్ల ఉత్పన్నమవుతున్న సమస్యల పరిష్కారానికి తక్షణ సహాయం అందజేయవలసిందిగా కోరారు.

ఈ ముఖ్యమంత్రులు అంతకు ముందు కలకత్తాలో తమలో తాము సంప్రదింపులు జరుపుకొని తమ సహచరులు వెంటరాగా నిన్న సాయంకాలంఇక్కడకువచ్చారు. పాలం విమానాశ్రయంనుంచి వారు నేరుగా ప్రధానిభవనానికి వెళ్లి, శ్రీమతిఇందిరాగాంధితోరెండుగంటలసేపు చర్చలు జరిపారు. తాము చెప్పినదానిని ప్రధాని పోషకగా విన్నారని, సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం అవసరమయిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ ఆ తరువాత విలేఖరులకు తెలియ జేశారు.

వేరుశనగ అధికోత్పత్తి పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 9: 1970—71లో అనంతపురం జిల్లాలో కేంద్ర ఆధ్వర్యంలోని, వేరుసెనగ తదితర చమురు గింజల అత్యధికోత్పత్తి పథకం అమలు చేయబడింది. ఈ పథకం పట్ల అక్కడ రైతులకు విశ్వాసం సంతృప్తికలిగింది.

ఎరువుకాల్వ కింద, వేరుసెనగ ప్యాకేజి పథకం ప్రవేశ పెట్టబడింది. ఎరువుపెన్నారు ప్రాజెక్టు కింద, రాబీ వేరుసెనగ పైరు ముమ్మర కార్యక్రమం కింద, రాబీ సాగు చేయటానికి ఉపక్రమించబడింది.

జిల్లా వ్యవసాయశాఖ నీటిపారుదల అందలూ యూ కృషిలో పాల్గొనేట్లు అనంతపురం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చేయగలిగారు.

ధర్మవరం పెరుపు ఆయకట్టు కింద— 1300 ఎకరాలలో వేరుసెనగపైరును ప్రవేశపెట్టారు.

వేరుసెనగ పిత్తపురం పూర్తి ఆలుబుపుడు పైరు సంతృప్తికరంగా కనబడుతున్నది.

చమురు గింజల అభివృద్ధి, జిల్లాలు అధికారులు (ఆయిల్ సీడ్స్ డెవెలెప్‌మెంట్ ఆఫీసర్స్) కృషి వలనే అనంతపురం, జిల్లాలో ఆయిట్లు చేస్తున్నారు.

3 వ కాలం తరువాయి

శ్రీ రంగేశ్వరి, శ్రీ ఎ. దాస్, శ్రీ పి. కె. పాపమునిదరం, శ్రీ టి. వి. నారాయణ సభ్యులుగాను, శ్రీ ఎస్. కృష్ణారావు కన్వీనరుగాను ఒక కమిటీని నియమించారు.

అల్‌వాల్ విభాగం కార్యదర్శి శ్రీ పి. వి. పాండు, తదు విభాగం కార్యకలాపాల గురించి వివరిక వివరించారు.

ఆర్. టి. సి. స్టోర్సు డివిజన్ కార్యదర్శి శ్రీ పై. ఎస్. గోపాల్ వందనసమర్పణ చేశారు.

ఉప్పు బస్తాలలో ప్రేలుడు సామగ్రి

బరంపురం నుంచి కలకత్తాకు రవాణా

కలకత్తా, మే 9: కనీసం లక్ష బాంబులను ఉత్పత్తి చేయడానికి అవసరమైన ప్రేలుడు పదార్థాలు నిన్నటిక్కడికి రవాణా పరిష్కార కార్యాలయంలో దొరికాయి.

ఉప్పు బస్తాల పేరుతో ఈ పరుకును ఒరిస్సాలోని గంజాం జిల్లా బరంపురం నుంచి వచ్చినదని పోలీసు అధికారులు తెలిపారు.

కేరళ, మే 9: కేరళ తాలూకాలో సమ్మె చేస్తున్న ఎన్. జి. ఒ లు ఇక్కడి తాలూకా కార్యాలయం ముందు మూడు వాలుగు తేదీలలో ధర్నా జరిపారు. ఊరేగింపు జరిపి బహిరంగ సభ జరిపారు.

లైసెన్సింగ్ విధానం సడలింపు సమస్య

ముఖ్యమైన పరిశ్రమలకు ప్రాధాన్యత

న్యూఢిల్లీ, మే 9: లైసెన్సులు సత్వరంగా మంజూరు అయేట్టు చేయడానికి సులభమైన విధానాన్ని అవలంబించే విషయం పరిశీలిస్తున్న పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ అవసరం లేని పరిశ్రమలకు లైసెన్సుల మంజూరు పద్ధతి కొనసాగేందుకు సముముఖత వ్యక్తపరిచినట్లు తెలుస్తున్నది.

కొన్ని రకాల పరిశ్రమలను క్రమబద్ధం చేసేందుకు, పారిశ్రామికాభివృద్ధి, క్రమబద్ధం చేసే చట్టం ప్రధాన లక్ష్యాలలోని పరిశ్రమలన్నింటికి లైసెన్సు మంజూరుచేయాల్సిన నిబంధన దృష్ట్యా పారిశ్రామికాభివృద్ధి శాఖ పై అభిప్రాయానికి వచ్చింది.

మే 12న ఇక్కడ జరిగే కేంద్ర పరిశ్రమల సలహా సంఘానికి చెందిన స్థాయీ సంఘం సమావేశంలో పరిశ్రమలకు లైసెన్సింగ్ విధానాన్ని సమీక్షిస్తారు.

చిన్నతరహా పరిశ్రమల విషయంలో తమ పరిశీలన అవసరం లేకుండా లైసెన్సింగ్ సంస్థానికి కొన్ని అధికారాలు దత్తం చేయాలన్న సూచనను కూడా మంత్రిత్వశాఖ తిరస్కరించింది. ఎక్కువ అధికారాలు దత్తం చేయడం ప్రయోజనకరం కాదని అభిప్రాయపడింది.

1970 ఫిబ్రవరి నుంచి లైసెన్సింగ్ విధానంలో మార్పులవల్ల లైసెన్సింగ్ పద్ధతిని పునఃపరిశీలించవలసిన అవశ్యకత ఏర్పడింది.

లైసెన్సు ఇవ్వవలసిన పరిశ్రమల విషయంలో కూడా సవివరమైన అభివృద్ధి పథకాల పరిశీలన జరిపి వాటి ప్రాతిపదికపై ఇవ్వాలని, చిన్నతరహా, మధ్యరకం పరిశ్రమలకు కొంత వెసులుబాటు చూపాలని భావించబడింది.

పెద్ద పరిశ్రమలు, విదేశీ సంస్థలు తప్ప మిగతా పరిశ్రమల విషయంలో, విదేశీమారక ద్రవ్యం అవసరాలను పరిశీలించి, ఉదారంగా లైసెన్సులు మంజూరు చేస్తారు.

ఈ సందర్భంలో 1970లో పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖకు విన్నవించిన దరఖాస్తులు వచ్చినవి. 1969లో 1420, 1968లో 1000 దరఖాస్తులు రాగా 1970లో 3వేలకు పైగా దరఖాస్తులు వచ్చినవి.

ఎస్.ఎస్.పి., పి.ఎస్.పి.ల విలీనీకరణ చర్చలు

ఉభయ పార్టీల నాయకుల ఆశాభావం

న్యూఢిల్లీ, మే 9: ప్రజా సోషలిస్టు, సంయుక్త సోషలిస్టు పార్టీల నాయకులు విప్లవ్యుడ్ సమావేశమై అదే రెండు పార్టీలను సమైక్యపరచుటకు, విశాల సోషలిస్టు పార్టీ రూపొందించుటకే విషయమై చర్చలు జరిపారు. ఈ చర్చలలో వివిధ సమస్యలపై రెండు పార్టీల వైఖరులను గూర్చి ప్రాథమిక పరిశీలన జరిగినట్లు తెలిసింది.

రెండు పార్టీల నాయకులు మళ్లీ మే 25వ తేదీన సమావేశ మవుతారు. అయితే ఈలోగా కూడా వారు సంప్రదింపులు జరుపుతూనే ఉంటారు.

విలీనీకరణ చర్చల ఫలితం ఎలా ఉండేది చెప్పడానికి రెండు పార్టీల నాయకులు భయపడుతున్నారు.

సోషలిస్టు సమైక్యత గూర్చి ఇటీవల సాట్నాలో తమ పార్టీ సమావేశ మామోదించిన తీర్మానాన్ని ఎస్. ఎస్. పి. నాయకులు వివరించారనీ, సి. ఎస్. పి. నాయకులు కొన్ని అంశాలపై సరికొన్ని వివరణలు కోరారనీ సమావేశానంతరం విడుదలైన పత్రికా ప్రకటన పేర్కొన్నది.

విలీనీకరణ అవకాశాలను గూర్చి చర్చించడానికి రెండు పార్టీల నాయకులు సమావేశమయ్యారంటేనే, అట్టి విలీనీకరణ సాధ్యమని ఉభయ పక్షాల వారికీ ఆశాభావం ఉన్నట్లు సూచిత మవుతోంది.

లోక్‌సభ మధ్యంతర ఎన్నికలకు పూర్వం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉన్నది. ఎస్. ఎస్. పి. సమాజ్వాది కూటమిలో చేరాలని నిశ్చయించుకున్నది. పి. ఎస్. పి. వైఖరి కొత్త కాంగ్రెసు వైపు మొగ్గు చూపుతున్నట్లుగా కనిపించింది.

మధ్యంతర ఎన్నికలలో రెండు పార్టీలు బాగా దెబ్బ తిన్న అనంతరం వాటి సంబంధాలలో కొంత మార్పు వచ్చింది.

ఎస్. ఎస్. పి. సమాజ్వాది కూటమి నుంచి బయటకు వచ్చిందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఇటీవల పత్రికా విలేఖరుల సమావేశంలో తెల్పారు.

పి. ఎస్. పి. తాను కొత్తగా కాంగ్రెసు వైపు మొగ్గు చూపుతున్నట్లు ఇదివరలో కలిగించిన అభిప్రాయాన్ని ఇప్పుడు కలిగించడంలేదు.

సమైక్యత కోసం రెండు పార్టీలు చర్చలు జరపడం ఇదేం కొత్తకాదు. 1965లో ఈ పార్టీలు సంవత్సరం పాటు కొనసాగిన తమ విలీనీకరణను రద్దు చేసుకున్న దరిమిలా రెండు పార్టీలలోనూ కనీసం కొందరు నాయకులు తిరిగి సమైక్యమయ్యే విషయమై అప్పుడప్పుడు చర్చలు జరుపుతూనే ఉన్నారు. అలాంటి సమైక్యత సాధించేందుకు అత్యున్నత స్థాయిలో కృషి జరుగవచ్చునన్న అభిప్రాయం గత సంవత్సరం జూన్ మాసంలో స్థైతం వ్యాపించింది. అయితేనేమి చిక్కుడన్నట్లు రెండు పార్టీలు ఆ విషయమై ఆసక్తి చూపడం మానివేశాయి.

మహారాష్ట్ర చేనేత ప్రత్యేక సంఘం

ఎమ్మిగనూరు రాక

కర్నూలు, మే 9 : మహారాష్ట్రకు సంబంధించిన చేనేత పరిశ్రమ ప్రత్యేక సంఘం నిన్న ఇక్కడికి వచ్చి, నలభై మైళ్ళ దూరంలోని ఎమ్మిగనూరు వెళ్లింది. ఈ సంఘంలో మహారాష్ట్ర గ్రామీణ, అభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఎస్. ఎం. టిడ్కీ, సహకార శాఖామంత్రి శ్రీ వై. జి. మొహిత్ సహకార శాఖ ఉపకార్యదర్శి శ్రీ ఎస్. హెచ్. దేశర్, మరో ఏడుగురు సభ్యులు ఉన్నారు. వీరుమైసూరు, తమిళనాడులో కూడా కర్యటించి చేనేత పరిశ్రమ సమస్యలను పరిశీలించి, వీటి పరిష్కారానికి మార్గాలను అన్వేషిస్తారు.

మంత్రులకు వివిధ రకాల మగ్గాలను అమ్మకాల దుకాణాలను శ్రీ మాదాని సూచిస్తూ చూపారు. రాష్ట్రంలోని చేనేత పనివారి పరిస్థితి మహారాష్ట్ర మంత్రులు అడిగి తెలుసుకున్నారు.

మహారాష్ట్ర అభివృద్ధి శాఖామంత్రి శ్రీ టిడ్కీ పత్రికల వారితో మాట్లాడుతూ, ఈ ఏడాది అభరుకు సహకార రంగంలో తమ రాష్ట్రంలోమరమగ్గాల ప్రాజెక్టులను ప్రారంభించడం పరిశీలనలో ఉన్నట్లు చెప్పారు తమ రాష్ట్రంలో రిబేట్ బుణాలు రూపంలో రు 50 లక్షలు యిస్తున్నామన్నారు.

(స్వ. వి)

చైనాతో టర్కీ సౌహార్ద సంబంధాలు

పారిస్‌లో సంభాషణలు

పారిస్, మే 9: టర్కీ, చైనాల మధ్య రవుత్య సంబంధాల స్థాపన విషయమై నిన్న పారిస్‌లో ఉభయ దేశాల ప్రతినిధుల మధ్య ప్రాథమిక సంభాషణలు జరిగినవని టర్కీ విదేశాంగమంత్రి ఉస్మాన్ ఆల్కే నిన్న ఇక్కడ చెప్పారు.

పారిస్‌లోని టర్కీ, చైనా రాయబారులు మధ్య ఈ సంభాషణలు జరిగాయని అధికార పెకింగ్‌లతో విన్న ఒకేసారి అధికార ప్రకటనలు వెలువడినవి.

నిరాహార దీక్ష సంకల్పం విరమణ

ప్రభుత్వ ఉద్యోగుల కార్మిక సంఘ కార్యవర్గ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9 : ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కూలీలు, మజాదూరు దుస్తులు, క్వార్టర్‌ల (గృహవసతి) ఏర్పాటు చేయాలని కోర్కెలు పరిష్కారంగా, ఎనిమిది నిరాహార దీక్షలు జరుపగలమని రోజు అందజేసిన నోటీసును, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల ఉద్యోగుల సంఘ కార్యవర్గం నిన్నటి సమావేశంలో నిర్ణయించింది.

సెలక్షన్ గ్రేడు జీతాలని కూడా వారు కోరుతున్నారు. అయితే ప్రశాంత పరిస్థితులు నెలకొల్పటానికి ప్రభుత్వంలో సహకరించాలని వారు నిర్ణయించారు.

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ హాండ్యా వ్యవసాయ మార్కెట్ కమిటీకి నే 30న నిర్వహించుటం జరుగుతుందని సర్కిండ ప్రాంతీయ మార్కెటింగ్ మిదుల అసిస్టెంట్ డైరెక్టర్ తెలియజేస్తున్నారు.

—:o:—

సైదాబాద్ కాలనీ సీతారామ దేవాలయ ఉద్ధరణ సంఘధర్మకర్తలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము హైదరాబాద్‌లోని సైదాబాద్ కాలనీ సీతారామ దేవాలయ ఉద్ధరణ సంఘ ధర్మకర్తలుగా శ్రీయుతులు కాదంబరి జోగారావు, రామచంద్రరావు, రఘువీరరావు, గోవిందయ్య, వేమారావు, ఫుర.పోత్తనడెడ్డి, డి. నరసయ్య గారలను నియమించింది. ఈ ధర్మకర్తలు ఇవాళ దేవాలయ ప్రాంగణంలో సమావేశమై శ్రీ రఘువీరరావును ధర్మకర్తల సంఘ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను నిర్వహించిన ఉప కమిషనరు శ్రీ ఆనందరావు దేవాలయ నిర్మాణం సత్వరమే జరిపించాలని సలహా యిచ్చారు.

—:o:—

జూనియర్ కాలేజి టీచర్ల సమ్మె

సమ్మె చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల కోర్కెలకు మద్దతుగా జూన్ నెల 12వ తేదీ రాష్ట్రంలోని అన్ని జూనియర్ కాలేజీలలోని లెక్చరర్లు లాంఛన సమ్మె చేయగలరని ఆంధ్రప్రదేశ్ జూనియర్ కాలేజి టీచర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ టి. లింగేశ్వరరావు ప్రకటించారు.

రైల్వే బోర్డు స్థానే కార్పొరేషన్ ఏర్పాటు

దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం పంచమ వార్షికోత్సవ సభలో అభ్యర్థన

విజయవాడ, మే 9 : రైల్వేబోర్డును రద్దుచేసి దాని స్థానే రైల్వే కార్మికులకు ప్రాతినిధ్యం గల స్వతంత్ర కార్పొరేషన్‌ను నెలకొల్పాలని నిజాయితీగల భారతీయ మజ్దూర్ సంఘం అధ్యక్షులు శ్రీ బాయన అప్పారావు నేడిక్కడ ఉద్ఘాటించారు.

జాతీయం అయిన ప్రభుత్వమే యజమానిగా గల రైల్వే పరిశ్రమకు జరిపిన స్వాతంత్ర్యం నిచ్చి 23 సంవత్సరాలు అయినా ప్రభుత్వం నెమ్మి అధికారయుతమైన యజమానిగా వ్యవహరిస్తోందని, ఉద్యోగుల అసంతృప్తి పెరిగి పోతోంది తప్ప తగ్గటంలేదని, ఆందోళన చేయటం అనివార్యమవుతోందని ఆయన స్పష్టం చేశారు.

ఉద్యోగులను ముఖ్య పెట్టటం కోసం పే కమిషన్‌ను నియమించటం చివరకు ఆ కమిషన్ రిపోర్టును అమలు చేయకుండానే బుట్టదాఖలు చేయటం జరుగుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఎన్ని సంవత్సరాలు పని చేసినా రైల్వే పరిశ్రమలో తాత్కాలిక కార్మికులు తాత్కాలిక కార్మికులుగానే ఉంటున్నారని అటువంటివి ఫ్యాక్టరీల చట్టం ఏ విధంగా సరిపోతుందో కూడా అసాధ్యం అన్నారు. ఈ ఒక్క జాతీయ పరిశ్రమలోనే యీ అనాగరిక నడ్డతి అమలు ఉన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

రైల్వే పనివారిని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుకన్నా కూడా ఎక్కువగా చూడవలసిన అవసరం ఉందని, వారు తమ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా తమ ఉద్యోగ విధులను నిర్వహించవలసి ఉంటుందని స్పష్టం చేశారు.

భారతీయ మజ్దూర్ సంఘం మహారాష్ట్ర శాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ రామన్‌షరాని కారణంవల్ల శ్రీ బాయని అప్పారావు యీ ఉదయం ఘుబ్బాడ్ గాంధీనగరంలోని ఎన్. కె. పి. వి. వి. హిందు హైస్కూలుదక్షిణ మధ్యరైల్వే కార్మిక సంఘ పంచమ వార్షికోత్సవానికి ప్రారంభోత్సవం చేశారు.

భారతీయ మజ్దూర్ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు శ్రీ టి. ఎస్. రామారావు యీ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించారు. విజయవాడ డివిజనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎ. సత్యనారాయణ స్వాగతం పలికారు. సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కృష్ణారావు, డా. గాడ్గిల్, నాదిసాయ్, కె.ఎల్. తోగ్లేకర్ గారల మరణానికి సానుభూతి తీర్మానాలు ప్రతిపాదించారు. సభ్యులందరు లేచి నిలబడి ఒక నిమిషం మౌనం వహించి తీర్మానాలను ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్ భారతీయ మజ్దూర్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. శ్రీహరిరావు భారతీయ మజ్దూర్ సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. సోమయ్యరావు, భారతీయ మజ్దూర్ సంఘం డిప్యూటీ సెక్రటరి జనరల్ శ్రీ కె. వి. ఎస్. ఆర్. శాస్త్రి విజయవాడ, డివిజనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎ. సత్యనారాయణ గారలు రైల్వే కార్మికుల యిబ్బందులను భారతీయ మజ్దూర్ సంఘం దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘంచేసినకృషిని వివరించారు.

సంఘ న్యాయ సలహా దారు శ్రీ వి. రామకృష్ణారావు సంఘ పథకాన్ని ఆవిష్కరించారు.

—:o:—

హైదరాబాద్‌లో తెలుగురచయితల సభలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9 : మే 30 నుంచి జూన్ 1వ తేదీ వరకు రాజధానిలో జరిగే అఖిలభారత తెలుగు రచయితల సభకు, భారతదేశమునుండి, విదేశాలనుంచి కూడా వేయిమందిదాకా రచయితలు వస్తారని అనుకుంటున్నారని అఖిలభారత తెలుగు రచయితల సంఘ కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు వ్రాస్తున్నారు. కథానిక, నవల, నాటకము, గద్యము, పద్యము, పిల్లల రచనలు మున్నగు వివిధ విషయాలపై చర్చ జరుగుతుందని వుస్తకాల, చిత్రాల ప్రదర్శనలు కూడా జరుగుతాయని తెలియజేశారు.

—:o:—

డాక్టర్ తిరుమలరావుకు అభినందన సభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9 : నికిందరాబాద్ గాంధి ఆసుపత్రిలో పిల్లల చికిత్సా విభాగ నిపుణుడు డాక్టర్ పాతూరి తిరుమలరావు అమెరికన్ పీడియాట్రిక్ అకాడమి సభ్యుడిగా ఎన్నికయిన సందర్భముగా గురువారము సాయంత్రం అతిథేయు వర్గము వారు ద్వారకా హోటలులో విందు చేశారు. అభినందన సభకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీంఅలీఖాన్ అధ్యక్షత వహించారు. వాసవిసభ ఉపసభాపతి శ్రీ వాసుదేవప్రసాద్ బాయక్, డాక్టర్ హరిశ్చంద్ర, శ్రీ ఎస్. వి. ఆర్. స్వామి ప్రభృతులు ప్రసంగించారు. డాక్టర్ రావు చదివితరితిని ప్రత్యుత్తరమిచ్చారు. శ్రీ పయ్యడ్ గులాబ్ అధ్యక్షత వహించిన సమర్పణ సభలు.

—:o:—

బంగ్లాదేశ్ సహాయనిధికి రు. 500 విరాళం

గుంటూరు, మే 9 : బంగ్లాదేశ్ సహాయ నిధికి స్థానిక వ్యాయామశాల సంఘం రు. 500 విరాళ మిచ్చారు. మొదటి దఫాగా వారు ఆ సొమ్మును న్యాయమూర్తి శ్రీ ఒ. శ్రీనివాసరెడ్డిగారికి హైదరాబాద్ పంపారు.

అర్.టి.సి. కార్మికుల కోర్కెలు

శ్రీ కమాయిద్దీన్ అహమ్మద్‌కు మజ్దూర్ యూనియన్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9 : రోడ్డు రవాణా సంస్థ (ఆర్. టి. సి.) మజ్దూర్ యూనియన్ పరిషత్ ప్రతినిధివర్గం ఒకటి రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ కమాయిద్దీన్ అహమ్మద్‌ను మొన్న కలుసుకుని, కార్మికుల కోర్కెలను గురించిన ఒక విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించింది.

ప్రతినిధివర్గంవారు చెప్పిన విషయాలను సంస్థ అధ్యక్షులు సానుభూతితో విని, క్యాజువల్ సిబ్బందికి సంబంధించిన పేపర్ స్కేలు బకాయిల విషయంలో చర్య తీసుకోటం జరుగుతుందని హామీ యిచ్చారు.

ఇతర కోర్కెలను కూడా సముచితంగా పరిగణించటం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

ఇంజను మెకానిక్కులు, పెయింటర్లకు కొత్తగా మంజూరుచేయబడిన జీతాలు ఇవ్వటం జరుగుతుందనీ, అసిస్టెంట్ డిపో సూపరింటెండెంట్లకు ప్రమోషన్‌లు ఇవ్వబడతాయనీ ఆయన హామీ ఇచ్చారు.

ఆర్. టి. సి. అధ్యక్షులు తమ ఇబ్బందులను గుర్తించి కోర్కెలను పాటించగలనని హామీ ఇచ్చినందుకు ప్రతినిధివర్గం వారు కృతజ్ఞత ప్రకటించారు.

—:o:—

వేములవాడ దేవాలయం

పునరుద్ధరణ కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9: కరీంనగర్ జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి క్షేత్రములో పదిలక్షలరూపాయల విలువగల పనులు దేవస్థాన పునరుద్ధరణ కార్యక్రమములో జరుగుతున్నాయనిఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ కొండపల్లి వాసుదేవరావుగారుఇవాళ ఆంధ్ర పత్రిక ప్రతినిధికి తెలియచేశారు. రెండు లక్షల రూపాయలతో ధర్మగుండము అనే పుష్కరిణిని పరిశుభ్రము చేసి యాత్రికులకు స్నానాలకు వీలుగా నాలుగు వేపులా మెట్లు కట్టంచే కార్యక్రమమునడుస్తూందని అన్నారు. రెండు లక్షల రూపాయలతో తిరుమలతిరుపతి దేవస్థానము కట్టిస్తున్న ధర్మసత్రము పూర్తి కావస్తున్నది అని అన్నారు. ఇంకా ఇతర సత్రములు కూడా నిర్మాణములో వున్నాయి అని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సతి శ్రీమతి రాధమ్మ, శ్రీ రాజరాజేశ్వరిదేవికి బంగారము తీగతో చేయించిన నల్ల పూసల దండను గత వారము తాము వేములవాడ వెళ్లినప్పుడు అమ్మవారికి సమర్పించామని శ్రీ వాసుదేవరావుగారు చెప్పారు.

—:o:—

రు. 1 లక్ష విలువగల భవనం ప్రాథమిక పాటశాలకు విరాళం

నెల్లూరు, మే 9: పౌరసరఫరా శాఖా మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి మొన్న ఇక్కడ చిన్న ఆంజనేయులు గుప్త ప్రాథమిక పాటశాలకు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీమతి చిన్నయతిరాజమ్మ తన కుమారుని స్మారకచిహ్నంగా భవనాన్ని నిర్మించి, ఫర్నిచరును కూడా పాటశాలకు ఇచ్చారు. ఈ భవనం, ఫర్నిచరు విలువ 1 లక్ష ఉంటుంది.

ఈ సందర్భంగా జరిగిన సభకు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. పురపాలక సంఘానికి 32 ఎలిమెంటరీ పాటశాలలు ఉన్నాయి. వీటిలో సొంత భవనాలు గల పాటశాలలలో ఇది 24 వది. (స్వ. వి.)

భువనేశ్వర్, మే 9: దుర్భిక్షం మూలంగా ఒరిస్సాలోని 6 జిల్లాలకు చెందిన 320 గ్రామపంచాయితీలలో 50 శాతానికిపైగా పశువంట దెబ్బతిన్నదని అధికారులు అంచనాలు తెల్పుతున్నాయి.

వ్యవసాయానికి వాడే విద్యుచ్ఛక్తి రేట్లు పెంచితే రాష్ట్రవ్యాప్త ఆం[illegible]

రాష్ట్ర జనసంఘం కార్యవర్గం తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9 : ఢిల్లీ కార్పొరేషన్ ఎన్నికలలో జనసంఘం విజయం సాధించి ఇటీవలి లోక్‌సభ మధ్యంతర ఎన్నికలలో అధికారపక్షం మోసం చేసిందని ప్రజలు పడిన అనుమానం ధ్రువపడిందని అని ఆంధ్రప్రదేశ్ జనసంఘ కార్యవర్గం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

రాష్ట్ర జనసంఘ కార్యవర్గం రెండు రోజుల సమావేశం నిన్న ముగిసింది. సమావేశంలో ఆమోదించిన తీర్మానం ఇవాళ పత్రికలకు విడుదల చేశారు. అనుమానం విస్తృతి రేయటానికి నమ్మగమైన దర్యాప్తు జరిపించితే, ప్రభుత్వానికీ, ఎన్నికల సంఘానికీ కూడా శ్రేయస్కరం అని ఆ తీర్మానం పేర్కొన్నది.

ప్రస్తుత లోకసభ్య ఎన్నికల కమిషన్ స్థానే అనేకమంది సభ్యులతో ఎన్నికల కమిషన్‌ను నియమించాలనికూడా జనసంఘం కార్యవర్గం సూచించింది.

మరొక తీర్మానంలో రాష్ట్రంలో వ్యవసాయదారులు వాడకం చేసే విద్యుచ్ఛక్తి రేట్లను జూన్‌నుంచి యూనిట్‌కు 12 పైసలనుంచి 15 పైసలకు పెంచే ప్రతిపాదనను పార్టీ కార్యవర్గము వ్యతిరేకించింది. ఆ విధంగా పెంచితే వ్యవసాయాభివృద్ధికి నష్టం అనీ, ఆ ప్రతిపాదన విరమించకపోతే జనసంఘం రాష్ట్రవ్యాప్త ఆందోళన ప్రారంభించగలదని కూడా ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

సమావేశానికి శ్రీ జి. సైనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ గోపాలరావుఠాకూరు, శ్రీ వి. ఎల్. దేశముఖ్, శ్రీ కె. వెంకటేశ్వర్లు, పోజరై నారు.

ఒక తీర్మానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సెడ్యూలు కులాలు, తెగల గృహవసతి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో సంకల్పించినందుకు హర్షం వ్యక్తంచేయబడింది.

అయితే ప్రత్యేక కాలనీలు నిర్మించితే, అస్పృశ్యత నిర్మూలనకు అది దోహదకారి కాజాలదని పార్టీ కార్యవర్గం భావించింది. ఈ ప్రత్యేక కాలనీలు అస్పృశ్యతను వృద్ధి చేయటానికి తోడ్పడతాయి. ఎందుకంటే, అవి ఇదివరకటి గ్రామాల చివరన ఉండే హరిజన వాడల పద్ధతిలోనే నిర్మించబడుతున్నవి. అందుకని అట్టి కాలనీల నిర్మాణం జనసంఘం పూర్తిగా వ్యతిరేకిస్తున్నది.

అందుకని కాస్మోపాలిటన్ అన్ని కులాలవారికి కలిపి కాలనీలు నిర్మించాలని అందులో 50 శాతం ఇండ్లు సెడ్యూల్డు కులాలు తెగల వారికి, మిగతా 50 శాతం సమాజంలోని ఇతర బలహీనవర్గవారికి కేటాయించాలని కార్యవర్గం సూచిస్తున్నది. ఇందు నిమిత్తం ఆదనంగా ద్రవ్యం పెట్టుబడి పెట్టి గ్రామీణ గృహ నిర్మాణ కార్పొరేషన్‌ను వెంటనే కార్యవర్గం సూచించింది. అయితే, ఈ పథకం క్రింద సెడ్యూల్డు కులాలకు, తెగలకు కేటాయించిన నిధులకు మొప్పు ఉండకూడదని కూడా అందులో స్పష్టం చేశారు.

సట్టణ గృహ నిర్మాణ కాలనీలలో ఈ వర్గాలవారికి 15 శాతం గృహాలను కేటాయించే పొరపాటు తీసివేయటం పతిరేకిస్తూ ప్రభుత్వం పాత పద్ధతిలో పథకం పునరుద్ధరించాలని జనసంఘం కార్యవర్గము కోరింది.

బంగ్లాదేశ్‌కు గుర్తింపు

ఆంధ్ర జనసంఘ కార్యవర్గ తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 9 : బంగ్లాదేశ్‌లో, నిరంకుశ పాకిస్తాన్ పరిపాలనపై తిరుగుబాటు చేసిన వంగదేశ వీరులను ధీరులుగా ప్రశంసిస్తూ ఆంధ్రప్రదేశ్ జనసంఘ కార్యవర్గము శాసన సభ్యుల సమక్ష గృహంలో సమావేశమై తీర్మానించింది.

అమాయకులైన సామాన్య ప్రజలపై సైన్యము జరుపుతున్న దారుణ అమానుష కృత్యాలను ఖండిస్తూ జనసంఘ కార్యవర్గము తీర్మానించింది.

శ్రీ జి. ఎం. టాకూర్ అధ్యక్షత వహించారు. వెంటనే బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించవందుకు ప్రభుత్వాన్ని కార్యవర్గంవారు విమర్శించారు. ఎక్కడ రాజ్యమే సమితి సరిగా వ్యవహరించనందుకు కార్యవర్గం వారు నిరసించారు.

నుస్లింలీగ్, చేక్ అబ్దుల్లా వంటి వారి ముప్పొన్ని తీవ్రంగా పరిగణించాలని గూడ ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. బంగ్లాదేశ్ కొందరికుల సమస్య అంతర్జాతీయ సమస్యగా చూడాలని, అగ్రరాజ్యాలు శత్రు సహాయాలని కార్యవర్గమువారు కోరారు.

—:o:—

సొర్లగొంది పూలవల్లిలో 12 మందికి కలరా: ఇద్దరి మృతి

ఇందూరు మే 9: కృష్ణా జిల్లా దివి తాలూకా అవనిగడ్డ సమితిలోని సొర్లగొంది, పూలవల్లి గ్రామాలలో 12 మందికి కలరా వ్యాధి సోకిందని తెలుస్తున్నది. వారిలో ఇద్దరు మరణించారు (స్వ.వి.)

ఎన్. జి. ఒ. ల నాయకుని విమర్శ

(1వ పేజీ తరువాయి)

తెలుస్తున్నది.

ద్రవ్యోల్బణం వల్ల జీతాలపై బతికే ప్రజలు చాలా ఇబ్బందులను గురి అవుతున్నారు. అదిక ధరలు వారి జీతాలను హరించి వేస్తున్నవి. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కావాలని అవలంబిస్తున్న అస్పష్టతో పట్టించే దరల యంత్రాంగం వల్లనే అధిక ధరలకు రాదితీసింది. ధరల జడుపులో విపరీతమైన ప్రభుత్వం ఉద్యోగుల నిజమైన వేతనాలను పరిరక్షించడం దాని బాధ్యత. కేంద్రప్రభుత్వం, ఇతర రాష్ట్రప్రభుత్వాలు తమ ఉద్యోగుల విషయంలో ఈ చర్య తీసుకున్నవి. ఇంతవుర్క, మనకు కొరత నపు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పాడు బాధ్యతనుంచి తప్పించజాలదు.

పైనూరు, తమిళనాడులలో వేతనాల సవరణకు ముందు, ఉన్న స్కేళ్లను, ఆంధ్రప్రదేశ్‌లో సవరించిన వేతనాల స్కేళ్లతో పోల్చడం అధ్యయనకరమైన విషయం.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కనుపుభత్యం పెంచినప్పుడల్లా తమ నిబ్బందికి కనుపుభత్యం పెంచాలన్నది తమిళనాడు ప్రభుత్వం ఒక విధానంగా నిర్ణయించుకున్నది. కేంద్ర నిబ్బంది కనుపుభత్యంలో తేడాను సరించి గతంలో పెక్కు సార్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిబ్బంది ఆందోళనలు జరిపారు. కేరళ, మైసూరు రాష్ట్రాల సవరణలు ఆంధ్రప్రదేశ్‌కన్నా చాలా తక్కువ. అటువంటి స్వల్పదాయంలోకూడా ఆ ప్రభుత్వాలు తమ పరిపాలన నిర్వహణకు హెచ్చు శాతం ఖర్చుపెడుతున్నవి. లుప్తి చెందిన ప్రభుత్వోద్యోగి పరిపాలనకు ఒక ఆస్తివంటి వానిగా ఆ ప్రభుత్వాలు విశ్వసించినవి.

తమిళనాడులో అందరికంటె తక్కువ స్థాయి ఉద్యోగికి రు. 172లు, మైసూరులో రు. 164 అభిస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లో రు. 143 మాత్రమే వస్తున్నాయి. తక్కిన జీతం వచ్చే ఉద్యోగికి 10 ఏళ్ళ అదే వర్గంలో సర్వీసు అనంతరం ఆ రకమైన సర్వీసులో ఉన్న తమిళనాడు, మైసూరు ఉద్యోగులకంటే హెచ్చుగా అలవెన్సులు మొదలయినవి అభిస్తున్నవని ప్రభుత్వం తన ప్రకటనలో చెప్పుకోవటం జరిగింది. ఇది నిరాధారమైన వాదం. 10 ఏళ్ల వరకు వచ్చే అలవెన్సులు మొదలైనవి ఇక్కడ పరిగణించవలసి ఉంటుంది. ఈ రకంగా చూస్తే, మైసూరు, తమిళనాడుల కంటే ఆంధ్రప్రదేశ్ మెరుగుపడి ఉన్నది.

ఇంటి అద్దె అలవెన్సు, సిటీ అలవెన్సు విషయంలో, ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏమీ ఇవ్వటంలేదు. తమిళనాడులోను, మైసూరులోను కేంద్రం ఇస్తున్న రేట్లలో ఇంటిఅద్దె అలవెన్సు, సిటీ అలవెన్సు ఇస్తున్నారు. పెంపులో ప్రయాణపు కన్సెషన్‌లు, వైద్యసహాయం, సీనియరు, గ్రాట్యుటీ మొదలైనవి కూడా, ఆంధ్రప్రదేశ్‌లోకంటే, దక్షిణాది రాష్ట్రంలో ఇంకా ఉదారంగా ఇస్తున్నారు.

రాష్ట్రప్రభుత్వం ఉద్యోగుల తలసరి ఆదాయం, రాష్ట్రం మొత్తంమీద తలసరి ఆదాయంతో పోల్చితే, చాలా ఎక్కువ పెరిగిందని పేర్కొన్నారు. కేవలం రాష్ట్ర ఉద్యోగుల తలసరి ఆదాయాన్ని గణించే యంత్రాంగం సంగతి మాకు తెలియదు. అయితే ఉద్యోగి వేతనం అనేది వ్యక్తిగతం అయిందికాదు. కుటుంబ వేతనం ఈ దృష్టిలో ఉద్యోగుల తలసరి ఆదాయం రాష్ట్ర సగటు తలసరి ఆదాయంకంటే నెమ్మదిగ అనేది మేము ఒప్పుకోము.

ఏక సభ్య వేతన సంఘం సిఫార

ఆకాశవాణి

మంగళవారం, మే 11

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.50 స్తుతిమాల 7.15 చిత్రసీమ 7.30 జి. హనుమచ్ఛాస్త్రి: వయోలిన్ 8.00 వరదయువిత్రం 8.30 మీరు కోరిన పాటలు 9.15 మాలతి పద్మనాభరావు 10.35 జనగణమన.

కడప (333.3 మీ)

విశాఖపట్నం (322.6 మీ)

సా. 5.30 నుండి రా. 10.35 వరకు

హైదరాబాద్-బి

(217.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీత 6.45 దినకర్ కైకిని 7.15 యువ వాణి

మ. 2.00 స్వరమండల్

సా. 5.30 యువవాణి 8.30 సుగం సంగీత్ 9.00 ఫిల్మ్‌గానా 10.30 జనగణ మన

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 లయవిన్యాసం 7.30 వాద్యబృందం 7.45 సంగీత శిక్షణ 8.30 కె. సుబ్రహ్మణ్యం: వయోలిన్

మ. 12.00 టి. ఆర్. సుబ్రహ్మణ్యం 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 పదిపదింటలు 2.00 టి. ఆర్. సుబ్రహ్మణ్యం

సా. 5.30 కె. సుబ్రహ్మణ్యం:వయోలిన్ 5.55 స్థానిక వ్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 కర్ణాటక 7.15 పంటసీమలు 7.45 యువ భారతి 9.15 సంగీత కచేరి 10.35 జనగణ మన.

విశాఖపట్నం (322.6 మీ)

ఉ. 6.00 నుండి 9.00 వరకు

మ. 12.00 నుండి 2.00 వరకు

మద్రాసు-ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.00 సంగీతామృతం 7.30 కె. రామరావ్ 8.45 చిత్రగానం

సా. 12.00 ఆర్. శంకర్: వీణ 12.35 కె. ఎస్. సుశీల 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 2.10 ఆర్. శంకర్: వీణ 2.30 కె. ఎస్. సుశీల

సా. 5.00 శారదా నటరాజన్ 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 8.15 గాత్రం 10.35 జి. రామయ్య :వయోలిన్ 11.00 జనగణమన.

—o:o—

కనిగిరి, కనిగిరి తాలూకా కార్యాలయం ముందు ఎన్. జి. ఒ. యాలుగవ తేదీన ధర్నా ప్రారంభంతారు. ఇక్కడ సమ్మె జయప్రదంగా సాగుతున్నట్లు తెలుస్తున్నది. కార్యాలయాలన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327.TEL

JJ AND J. JAWAN
MICRO CELLULAR SHEETS
మీ
జూట్సులు & చెప్పుల
అడుగు అట్టలకు
ఖరీదు అనేక ఆకర్షణీయమైన నమూనాలలో గలవు.
కీర్తి, కీర్తి మరియు అధిక ఒత్తిడి లేకుండా పూచీ యివ్వబడును.
మన్నిక & సరసమైనవి
JAI JAWAN RUBBER INDUSTRIES
10/11, MAHENDRA RAY LANE, CALCUTTA-46.
PHONE : 44-0768
Progressive/JJ-1/71

చేనేతకు కేంద్రం నుండి తగిన సహాయం: శ్రీ అక్కల కోటయ్య విజ్ఞప్తి

పీఠాల, మే 9: రాష్ట్రప్రభుత్వము చేనేత పరిశ్రమకు సహాయము చేయుటమేకాక కేంద్రమునుండి తగినంత సహాయము రాబట్టి రక్షణ కల్పించవలసిన బాధ్యత ఏహింసలని శాసన సభలో సభ్యులు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల సమస్యలపై కార్యదర్శి శ్రీ అక్కల కోటయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

మూలుపైన అమ్మకం పన్ను తగ్గించడం ప్రభుత్వ శాఖలకు చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని ఉత్తర్వులు చేయడం, బకాయి రిబేటు యివ్వటం మొదలయిన సహాయక చర్యలు తీసుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియ జేశారు. ఆ విషయంలో రంగురసాయినాలు, జరీధరలు పెరిగినందువల్ల కూడా రాష్ట్రంలోని 30 లక్షల మంది చేనేతవారికి ఎన్నో యిక్కట్లు ఏర్పడినవని వివరించారు.

చేనేతను ప్రోత్సాహపరిచిన ఆంధ్రప్రదేశ్‌లో నాలుగవ ప్రణాళికలోనయినా, రంగు రసాయినములు, జరీ, రేయాన్, పైలాన్ మొదలైన కృత్రిమ నూలు తయారు చేయవలసిన ఫ్యాక్టరీలు నెలకొల్పవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది కాదా? అని ప్రశ్నించారు.

1966లో చీ మగ్గాలకు మాత్రమే ప్రత్యేకించిన రంగు చీరల ఉత్పత్తిని మహా రాష్ట్రలో పనకు మగ్గాల యజమానులు ఈ నాటికి అమలులోకి రాకుండా స్టే ఉత్తరువు కొనివచ్చారు. దేశ వ్యాప్తంగా రెండు కోట్ల మంది చేనేత పారి శ్రామికుల జీవనానికి విఘాతం కలిగిస్తున్న యీ స్టే ఉత్తర్వును రద్దుచేయించడానికి ఏ ప్రభుత్వము ముందుకు రావడం లేదన్నారు.

మన రాష్ట్ర ప్రభుత్వం టక్సిణాది రాష్ట్రాల మంత్రుల సమావేశం జరిపించి కేంద్ర ఆర్థిక మంత్రిని రావించి చేనేతవారి కష్టాలు వివరించి సా. 60రు. మూలు పరకు ఎక్సయిజు డ్యూటీని తొలగింపచేసింది. రైతులు మరి యితర సమస్యల కోసం ఎన్నో పర్యాయములు ఢిల్లీకి వెళ్ళి కేంద్రంతో లాయిబారం జరిపి పరిష్కరిస్తున్న విధంగానే రెండు కోట్లమంది చేనేత పారిశ్రామికుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని యీవత్తు చేనేత సమస్యలను కూలంకషంగా చర్చించి పరిష్కార మార్గాలను కనుగొనటానికి ఒక సమస్యను వెంటనే ఏర్పాటు చేయవలసి ఉందని శ్రీ కోటయ్య అన్నారు.

—o:o—

తూర్పు గోదావరిజిల్లా

భూమి తనఖా బ్యాంకు

కాకినాడ, మే 9: తూర్పు గోదావరి జిల్లా, భూమి తనఖా బ్యాంకు ఉద్యోగుల సంఘం, ప్రస్తుత సంవత్సరానికి క్రిందివారితో కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షులు శ్రీ పి. వి. జగ్గారావు, ఉపాధ్యక్షులు, శ్రీ బి. నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీ సి. కేశవరావు, సహాయ కార్యదర్శి శ్రీ వి. కామేశ్వరరావు, కోశాధికారి శ్రీ బి. రామారావు, కార్యవర్గ సభ్యులు సర్వశ్రీ టి. వీరాస్వామి, కె. రామరాజు, టి. రామారావు, కె. మూర్తిరావు, ఎ. ఎస్. చంద్రశేఖరరావు, వి. జగన్నాథరావు, బి. వీరాస్వామియాదు.

వ్యవసాయానికి విద్యుత్ రేటు పెంపకం

శ్రీ వై. వి. కృష్ణారావు విమర్శ

విజయవాడ, మే 9: వ్యవసాయానికి వినియోగించే విద్యుత్ రేట్లను, యూనిట్ 12 పైసలనుంచి 15 పైసలకు పెంచడాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు (ఎం. ఎల్. సి.) నిరసిస్తూ ఇది పిడుగుపాటు వార్త అని వర్ణించారు.

ఇప్పటికే 8 పైసల నుంచి 12 పైసలకు పెంచారు. పంపుసెట్లకు రూ. 50 కనీస గ్యారంటీగా చేశారు. మెట్ట ప్రాంతాల వారిపై అదనపు భారాన్ని వేస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలతో వ్యవసాయరంగానికి విద్యుత్ సప్లయి రేటు చాలా తక్కువ. మద్రాసు రాష్ట్రంలో యూనిట్ 9 పైసలు మాత్రమే. అందుచేత విద్యుత్ మంత్రివారు తమ నిర్ణయాన్ని పునరాలోచించుకుని, మెట్ట ప్రాంతాలలో సాగు అభివృద్ధికి సహాయ పడాలని ఆయన కోరారు.

—o:o—

జట్టుపాలెంకు విద్యుద్దీపాలు

తాడేపల్లిగూడెం, మే 9: ఇప్పటికి 4 మైళ్ల దూరంలో ఉన్న జట్టుపాలెం గ్రామానికి డివిజనల్ ఇంజినీర్ శ్రీ ఎస్. ఎస్. రెడ్డి విద్యుత్ సౌకర్యాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభకు ఆయన అధ్యక్షత వహించారు. తగినంత నిధులు లేక గత సంవత్సరాలలో విద్యుత్తు స్థంభాలు వేసుకబడ్డాయని చెప్పారు. సాలుకు 25 వేల రూపాయలు లోపు ఖర్చులు గల 60 పంచాయితీలకు గత సంవత్సరం విద్యుత్తును అందజేశామన్నారు.

భూమిశిక్షణ బ్యాంకు అధ్యక్షులు శ్రీ కె. వి. నరసింహారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఇచ్చిన శ్రమదానంవలన జట్టుపాలెంకు విద్యుత్తు లభించిందని, అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీ టి. బి. నరసింహారావు చెప్పారు. శ్రీ కె.వి. నరసింహారావు, డిప్యూటీ అధికారులకు స్వాగతం చెప్పారు. శ్రీ ఎస్. వి. శేషాచార్యులు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

—o:o—

గుంటూరులో 'సెమన్ బ్యాంక్'

గుంటూరు, మే 9: గుంటూరులో కృత్రిమ పశువుసంతానానికై త్వరలో లక్ష రూపాయల ఖర్చుతో పశువీర్యసేకరణబ్యాంకే 'సెమన్‌బ్యాంక్' నెలకొల్పబడగలదని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నేడు చెప్పారు.

పట్టణంలో పాలప్లాంటుకి శీతల కేంద్రం ఏర్పాటు విషయమై కలెక్టరుతో మంత్రి చర్చలు జరిపారు.

మే 1 నుంచి పట్టణంలో సీసాలలో "పాశ్చరైజ్" పాలఅమ్మకం జరుగగలదని తెలుస్తోంది.

దినఫలం

మూలా నక్షత్రవారికు: మే 10 సోమవారం— సాయంత్రం గం. 4.54 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. ఉదయం గం. 5.52 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిది కాదు. 11 సంగళవారం తిథి మంచిది. ఉదయం గం. 7.31 వరకు నక్షత్రం మంచిది కాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు: మే 10 సోమవారం— సాయంత్రం గం. 4.54 వరకు తిథి మంచిది. కాదు. తరువాత మంచిది. ఉదయం గం. 5.52 వరకు నక్షత్రం సామాన్యం. (క్షత్రయోగం మంచిది) తరువాత మంచిది కాదు. (మిత్రయోగం మంచిది) 11 సంగళ వారం తిథి మంచిది. ఉదయం గం. 7.31 వరకు నక్షత్రం మంచిది కాదు. (క్షీణత్వ యోగం మంచిది) తరువాత మంచిది (సజ్జయోగం మంచిది కాదు).

ఉపర్యుక్తము, దుర్ముహూర్తము గమనించవలెను.)

జన్మదినఫలం: మే 10— ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగానే ఉంటాయి. కాని రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన అప్పుడప్పుడు యిబ్బంది కలుగుతుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. విలాస యాత్రలు చేస్తారు. కుటుంబ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

10-5.71 సోమవారం

ఈ సంవత్సరం 1894 వైశాఖమాసం 20

[illegible]

ముఖ్యమైన పనులు యీ దినం పూర్తి చేయడం మంచిది. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. ప్రయాణం గల పరిచయాలు ఏర్పడతాయి. అశ్విని నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం

[illegible]

వృత్తిలో సాటి వారి పోటీ పెరుగుతుంది. కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన సందేహాలు కలుగుతాయి. పుణ్య కార్యాలు చేస్తారు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. మృగశిరానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

[illegible]

మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సూతన విషయాలను తెల్సుకొంటారు. విహార కాలక్షేపాల్లో పాల్గొంటారు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

[illegible]

సామాన్యమైన పనులకు కూడా మీరు ఎంతో శ్రమ చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. లక్ష్మీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

[illegible]

వ్యాపారంలో అనుకూల వార్తలు వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. విహారముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులు సహాయం చేస్తారు. మఘా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

[illegible]

అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. హస్త నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

తుల

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. విహార కాలక్షేపాల్లో పాల్గొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు. విశాఖ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

వ్యాపారంలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. ప్రయాణాలు వాయిదా పడతాయి. దైవ కార్యాలు నెరవేరతాయి. ఆరోగ్యం బాగా ఉండదు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగుంటుంది.

[illegible]

వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. సూతన విషయాలను తెల్సుకొంటారు. మూలా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

[illegible]

వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

రావలసిన డబ్బు సమయానికి అందగలదు. వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. విహార కాలక్షేపాల్లో పాల్గొంటారు. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మీనం

కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమ పడినా, ప్రయోజనం ఉండదు. ఆరోగ్యం బాగా ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. రేవతీ నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగుంటుంది.

—మహేష్

కాకినాడలో పాల వాడకందార్ల ఇక్కట్లు

కాకినాడ, మే 9: రాజమండ్రి పాలసరఫరా పథకం క్రింద, కాకినాడ పట్టణంలో నిత్యం, పాలు కొనుక్కొని వాడకందారులు గత పది రోజులుగా పాలు విరిగిపోతున్న కారణంగా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ముఖ్యంగా తెల్లవారుజామున కాఫీ అలవాటు గలవారి అవస్థ వర్ణనాతీతంగా ఉంది. ఈ సమయంలో బయట పాలుకొనుటకు కూడా దొరకటం కష్టభరం. రాజమండ్రి పాల ప్రాజక్టులో గల రిఫ్రిజిరేటర్ సరిగా పని చేయక పోవటం వలన ఈ పరిస్థితి ఉత్పన్న మయినట్లుగా భావిస్తున్నారు. ప్రతిరోజు 3 వేల లీటర్ల పాలు ఇక్కడకు వస్తున్నాయి.

అధికారులు ఈ విషయమై వెంటనే దర్యాప్తుచేసి, వాడకందారులకు నష్టం, కలుగకుండా, శ్రద్ధ చూపటం అవసరమని వాడకందార్లు కోరుతున్నారు. (స్వ.వి)

—o:o—

గుడివాడలో విశ్వభారతి నికేతన్ వార్షికోత్సవం

స్థానీయ విశేషం

గుడివాడ, మే 9: లోకంలో విద్యావిధానాలపై ప్రగతి అరు శాతం మాత్రమే కలదని, చిన్నపిల్లల విద్యతోపాటు నయోజన విద్యా కృషి కూడా అవసరము కలదని విశ్వభారతి పాఠశాల తృతీయ వార్షికోత్సవ సభలో శ్రీ తాడంకి సరుసోత్తమరావు వివరించారు.

విజయవాడ లయోలా కళాశాల అధ్యాపకులు శ్రీ వి. వి. కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంనుండే నిత్య జీవితంలో జరిపే ప్రతి చిన్న సమస్యాన్ని విమర్శనా దృష్టితో పరిశీలించేటట్లు ఉపాధ్యాయులు చూడాలన్నారు.

విజయవాడ మాంటిస్సోరి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి.కోటేశ్వరమ్మ మాంటిస్సోరి విద్యా విధానమును వివరించారు. డాక్టరు శ్రీ సి. సుధీంద్రరావు పతాకావిష్కరణ గావించారు.

చిటకాల వ్యవస్థాపకులు శ్రీ పెట్టూరి శ్రీమన్నారాయణ పాటశాల ప్రతిని వివరిస్తూ పాటశాల ప్రారంభంలో 120మంది విద్యార్థులతో 12మంది ఉపాధ్యాయులతో ప్రారంభించామని, ఈ రోజు అది 400మంది విద్యార్థులు, 24మంది ఉపాధ్యాయులతో అభివృద్ధి పొందిందన్నారు. పాటశాలలో 100మంది విద్యార్థులు హాస్టలులో ఉండి విద్య నభ్యసిస్తున్నారని అన్నారు.

పాటశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎల్. వి. కోటేశ్వరరావు వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

తాడికొండ, మే 9: తాడికొండ సమితిలోని తుళ్ళూరులో గ్రామీణ పశువైద్య శాల భవనానికి జిల్లా పశువైద్య శాఖాధికారి శ్రీ ఎం. యోగిరెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణానికి కావలసిన స్థలాన్ని మందపాటివారు, పువ్వాడవారు ఉచితంగా యిచ్చారు. శ్రీ పువ్వాడ పరంధామం గారు రు 10 వేలు విరాళమిచ్చారు. సమితి అధ్యక్షులు శ్రీ పాదిరి అప్పారావు, బి. డి. ఒ. శ్రీ జి. గంగారావు తదితరులు యీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

శ్రీనివాస్ క్రెడింగ్ కార్పొరేషన్ (రిజిస్టర్డ్) తణుకు (ప.గో.జిల్లా)

సహిత్య పాటి నెం. 16 సిలాబ్యాస్

(1) పనేలు (P.86): ఉంగ రత్నాలు : D. లక్ష్మణరావు (2) తమాషా (P.248): మళ్ళీ మనలను సూచిస్తే (3&4): ప్రమిలా (P.100). [illegible] (P.241): అన్నదాత: మాయలు,(5&6&7&8&12) (రేమ్ (P.12),తుమ్ (P.35), [illegible] (P.162) జాతీయము (P.178),పంచదారపాకం (P.70): ఆరాధన [illegible] (9&13) పిదుపు (P.31), [illegible] (P.192): అనుపమ [illegible] (10&14), ఆదరా (P.30), [illegible] (P.128) [illegible] (11) [illegible] (P.48) స్వాభిమాని : [illegible] P. S : సహిత్య పాటి నెం. 16వ [illegible] రు. 20,000 బక్కరికి నెలుచుకున్నారు. సహిత్య పాటి నెం. 15 [illegible] మంగళ తేది 12—5—71లో విల్లాని రూ. 30,000 [illegible] తేది 11—5—71.

'నేను రోజూ ప్రొద్దున్నే పెరిమ్ ఫలహారము చేస్తాను!'



అంటే 'ఇనుము' అని మీకు తెలుస్తూనే ఉంది. ఆమెకు రాగి, పొటాషియమ్, మేంగనీస్ మరియు అమొడిన్ కూడ లభిస్తాయి. వీటికి, ఆమెకు రోజూ ప్రొద్దున్నే 8 ఖనిజములు మరియు 11 విటమిన్లు లభిస్తాయి. అవన్నీ ఒకే ఒక విమ్‌గ్రాన్ పిల్లలో ఉంటాయి.

మంచి ఆరోగ్యము, శక్తి మరియు శక్తిని పెంచుటకు అవసరమైన అన్ని విటమిన్లు మరియు ఖనిజములను విమ్‌గ్రాన్ యిస్తుంది. ఉదాహరణకు, ఇనుము, రాగి మరియు అమొడిన్ ఒంటికి రక్తము పట్టుటలో సహకరించి, జీవకణ ఎక్కువ చేస్తాయి. విమ్‌గ్రాన్‌లోగల ఇతర విటమిన్లు మరియు ఖనిజములు పళ్లను మరియు ఎముకలను దృఢముగా ఉంచుటలో, దేహముయొక్క రోగనిరోధక శక్తిని యిచ్చుటలో, కన్ను చాగుగా ఉంచుటలో మరియు ఆకలిని వృద్ధిచేకుటలో ఉపయోగపడతాయి.

విమ్‌గ్రాన్ ఇప్పుడు గుండ్రని ఆకారము

ఒక విమ్‌గ్రాన్ మీ మనస్సు రోజంతా శక్తి నింపుతూ ఉంచుతుంది

కమర్షియల్ పబ్లిసిటీ సర్వీస్ చిత్రం

SARABHAI CHEMICALS

Shilpi HPMA 8/71 Tel

ఓటర్ల జాబితా

మీ పేర్లు చేర్చుటకు కాలము మరల పొడిగింపబడినది !!!

మీ పేరు యీ వోటర్ల జాబితా యందు వున్నదా ?

లేకుంటే, మరియు మీరు 1971 జనవరి 1 వ తేదీనాటికి 21 లేక అంతకు మించిన వయస్సు గలవారై యున్నచో, మీ పేరు వోటర్ల జాబితాలలో చేర్పించే హక్కు మీకు గలదు. కాబట్టి మీ పేరు వోటర్ల జాబితాలలో వుండేట్లు తప్పక చూడండి. లేకుంటే మీరు మీ వోటు వేసే హక్కును పొందలేరు సుమా !

మీ పేరు వోటర్ల జాబితాలలో లేకున్న యెడల, లేక మీ పేరు ఉన్నా కూడా, అందు యేవైనా అచ్చు తప్పులు ఉన్న యెడల మీ నియోజక వర్గమునకు చెందిన ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిని వెంటనే కలుసుకోండి. (హైదరాబాద్ మరియు సికిందరాబాద్ జంటనగరాలైన యెడల —డిప్యూటీ కమిషనర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్ మరియు ది అసిస్టెంట్ కమిషనర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, సికిందరాబాద్ డివిజన్ మరియు గ్రామ ప్రాంతములైన యెడల రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, లేక తహశీల్‌దారును కలుసుకోవలెను).

ప్రతి యింటికి వోటర్ల జాబితా సేకరణ ఉద్యోగులను పంపుటకు కూడా ఏర్పాట్లు చేయబడుచున్నవి. మీరు వివరములను ఆయనకు యివ్వవచ్చును. లేదా, మీరు నిర్ణీత ఫారములో ఆయా ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి సరాసరి వివరములు పంపి, మీ పేరు చేర్పించుకో నవచ్చును. ఈ వోటర్ల జాబితా సవరణల కాలమునందు దరఖాస్తు ఫీజు చెల్లింపనక్కరలేదు.

మీ పేరు చేర్పించుకోనుటకు ఆఖరు తేదీని 15 మే 1971 వరకు పొడిగింపబడినదని గుర్తించుకోండి.

చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్.

...ఇక మీరు హాయిగ జీవితంవెళ్ల మార్చుకోవచ్చు

మైసూరు సోప్పుం లాటరీ

1 మొదటి బహుమానం రు. 1,00,000 లు ప్రతి ఒక్క సీరీసుకు
1 ద్వితీయ బహుమానం రు. 50,000 లు ప్రతి ఒక్క సీరీసుకు
2 తృతీయ బహుమతులు రు. 10,000 లు ప్రతి ఒక్క సీరీసుకు
4 చతుర్థ బహుమతులు రు. 5,000 లు ప్రతి ఒక్క సీరీసుకు
20 పంచమ బహుమతులు రు. 1,000 లు ప్రతి ఒక్క సీరీసుకు
50 ఆరవ బహుమతులు రు. 500 లు ప్రతి ఒక్క సీరీసుకు
500 సప్తమ బహుమతులు రు. 100 లు ప్రతి ఒక్క సీరీసుకు

ప్రతి ఒక్క సీరీసులోను మొదటి ఆరు బహుమతులు పొందిన టిక్కెట్లకు ముందూ, వెనుకగల టిక్కెట్లకుకూడా కన్సోలేషన్ బహుమతులు లభించగలదు.

ఎక్కడాలేని కన్సోలేషన్ బహుమతులు

తేది 16 మే, 1971 • ప్రతి టిక్కెట్టు 1 రూపాయి మాత్రమే

మైసూరు సేల్స్ ఇంటర్ప్రైజెస్ లిమిటెడ్,

(అంతర్జాతీయ) 'హౌసివిజన్', 36, బ్రిగేడ్ రోడ్, బెంగుళూరు-1. టెలిఫోన్: 26713

బ్రాంచీలు: బొంబాయి: అమృత్ చేంబర్స్, జారోజీ మెయిన్ రోడ్, బొంబాయి-34. టెలిఫోన్: 375204.
న్యూ ఢిల్లీ: 10A, గోవింద్ మాన్షన్, "హెచ్" బ్లాక్, కన్నాట్ సర్కస్, న్యూ ఢిల్లీ-1. టెలిఫోన్: 44565
మద్రాసు: 33/37, తంబుచెట్టి వీధి, మద్రాసు-1. టెలిఫోన్: 23692

mysa/6/M 31/109 TEL



ఏలూరు ఎన్.జి.ఓ.ల టుంబాల ప్రదర్శన

ఏలూరు, మే 9 : మొన్న సాయంత్రం యిక్కడ 15 వందల మందికి పైగా ప్రభుత్వోద్యోగులు,1000 మంది వరకు వారి కుటుంబముల మహిళా సభ్యులతోకూడిన ఊరేగింపు జరిగింది.

పిదప వై. ఎం. హెచ్. ఎ. హాలులో డాక్టర్ శ్రీమతి లక్ష్మీబాయమ్మ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఎన్. జి. ఓ.ల కోర్కెలను సమర్థిస్తూ శ్రీయుతులు ఎ. నళిని, జి. సమాధానం, ఎ. కమలాబాయి, టి. స్వర్ణలత, ఎం. సుశీల, ఆర్. సీతారత్నం, ఎల్. సూర్యమ్మ ప్రసంగించారు.

అరెస్టయిన ఉద్యోగులను వెంటనే విడుదల చేయాలని, ఎన్. జి. ఓ.ల న్యాయమైన కోర్కెలను సత్వరం పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

తిరిగి నిన్న జరిగిన పికెటింగ్‌లో ముగ్గురు ప్రభుత్వ ఆస్పత్రి అటెండర్లు అరెస్టయినారు.

వరంగల్లు

వరంగల్లు, వరంగల్లు పురపాలక సంఘం సిబ్బందివారు కూడా నిన్న ఎన్. జి. ఓ. ల సమ్మెలో పాల్గొన్నారు.

పీపుల్స్ షో తిరుపతిలో

మా 5వ బ్రాంచి, గాంధీరోడ్, తిరుపతిలో 11—5—71వ తేదీ మంగళవారము సాయంత్రము 5 గం. ప్రారంభించుచున్నామని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

మా బ్రాంచీలు :
(1) కాకినాడ (2) జమలాపురం, (3) భీమవరం, (4) ఏలూరులో కలవు.
హెడ్ ఆఫీసు, హనుమాన్ పేట విజయవాడ.

12లోగా సమ్మె పరిష్కారం కాకపోతే విషమపరిస్థితి

ప్రభుత్వానికి కృష్ణ ఎన్. జి. ఓ. ల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు విజ్ఞప్తి

(స్థానీయ విలేకరి)

శ్రీకాకుళం, మే 9: శ్రీకాకుళం జిల్లా ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. వీరన్నతో కలసి రాష్ట్ర ఎన్. జి. ఓ. సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. శ్రీనివాసరావు శ్రీకాకుళం జిల్లాలో యీ మధ్య పర్యటించారు. జిల్లాలోని ఉద్యోగులతో మనో నిబ్బరం బాగా ఉన్నదని వారిన్యాయమైన కోర్కెల సాధనకు ఎలాంటి త్యాగానికైనా ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారనీ శ్రీ శ్రీనివాసరావు చెప్పారు.

ఉద్యోగుల సమస్యను గౌరవప్రదంగా యీ నెల 12 వ తేదీలోగా పరిష్కరించవలసిందని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, అంచువల్ల పరిస్థితి చేయిజారి కోరుండా ఉండగలదన్నారు.

పెక్కులిలో జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ మొండివైఖరిని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 12 వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెవల్ల ప్రజలకు ఏవైనా అసౌకర్యాలు కలిగితే దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే కాగలదనీ, ఉద్యోగులతో వారి సమస్యల పై సంప్రదింపులు జరపకుండా ప్రభుత్వం మొండి వైఖరిని అవలంభిస్తున్నదనీ అన్నారు.

పెక్కలి ఉద్యోగుల సంఘం కన్వీనర్ శ్రీ కె. ముఖలింగం స్వాగతం చెప్పారు. జిల్లా సంఘంఅధ్యక్షుడు శ్రీ పీరన్న సమ్మెకు తోడ తీసిన పరిస్థితులను వివరించారు. టాలూకా సంఘం అధ్యక్షుడు శ్రీ బి. చల్లయ్య సభకు అధ్యక్షత వహించారు.

టాలూకా ఆఫీసు, సబ్‌కలెక్టరాఫీసుల వద్దను, సమితి అధ్యక్షుని ఇంటి వద్దనుఉద్యోగులు ధర్నా చేశారు.

అకులోయ, ఇచ్ఛాపురంలో

అరకులోయలో ఉద్యోగులు సమితి కార్యాలయం ముందు ఈ నెల 5వ తేదీనుంచి నిరాహార దీక్షలను ప్రారంభించినట్లు జె. సి. ఇ. కన్వీనర్ తెలియజేస్తున్నారు.

ఇచ్ఛాపురంలోని ఉద్యోగులు సమితి అధ్యక్షుని నివాసం ముందు ఈ నెల 5వ తేదీన ఒక గంటసేపు ధర్నా చేశారని జె. సి. ఇ. కన్వీనర్ తెలుపుతున్నారు.

సాయంకాలం శ్రీ కేదరావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు సుబ్బారావు, పి. ఎల్. ఎన్. పట్నాయక్, వై. బి. కోటీశ్వరరావు, కన్వీనర్ శేషగిరి రావు మాట్లాడారు.

ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఉద్యోగి శ్రీ గిరిధరరెడ్డి 48 గంటల నిరాహార దీక్ష జూనారు.

జిల్లా, తాలూకా కేంద్రాలలోని ఇతర కార్యాలయాల వద్ద విన్న ఉద్యోగులు ధర్నా చేశారు. విన్న జరిగిన బహిరంగసభలో శ్రీ పి. వి. కాశీపతిరావు, శ్రీ కె. శేషగిరిరావు మాట్లాడారు.

పార్వతీపురం

ఎన్. జి. ఓ.ల అరెస్టు

పార్వతీపురంలో ఒక తాత్కాలిక పైప్‌లైన్ తన కార్యాలయానికి వెడుతుండగా, ఆయనను ఎన్. జి. ఓ. లు అడ్డగించారు. ఈసంఘటనపై పోలీసులు ఎన్. జి. ఓ. లను అరెస్టు చేసి కేసు పెట్టారు.

సమ్మెదారులపట్ల శ్రీ అచ్చన్న సానుభూతి

శ్రీకాకుళం, మే 9 : సమ్మెచేస్తున్న సిబ్బంది ప్రదర్శిస్తున్న సమైక్యతను శ్రీ గౌతులచ్చన్న ప్రశంసించారు. సమ్మెచేస్తున్న సిబ్బంది పరిపాలనతో ప్రసంగించారు. కేంద్రం యీ సమస్యను పరిష్కరించాలన్నారు. క్రమశిక్షణతో వ్యవహరిస్తున్న సిబ్బందిపై లాఠీఛార్జీ జరుపడాన్ని, అర్థిదెబ్బను అయన గర్హించారు. ఉద్యోగుల సమస్యను రాజకీయాలకు అతీతంగా పరిశీలించాలన్నారు. పరిస్థితి చేయిదాటి పోయేలోగానే సమస్యను పరిష్కరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ చౌదరి సత్యనారాయణ ఎం. ఎల్. ఎ. కూడా ప్రసంగించారు.

జిల్లా సంయుక్త కార్యాచరణ మండలి సభ్యులు సాలూరు బొబ్బిలి తాలూకాలలో పర్యటించారు. తెరదింపుకు తెక్కలివేయక పోరాటం సాగించవలసిందిగా సిబ్బంది నిశ్చయించి ప్రసంగించారు. (స్వ. వి)

ఒంగోలు

ఒంగోలు, ఒంగోలు జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న వివిధ శాఖల ఎన్. జి. ఓ. లు 23 మంది మొన్న అంచెవారీ నిరాహారదీక్ష ప్రారంభించారు.

సమ్మె కాలంలో నియమించిన అత్యవసర సిబ్బందికూడా పనికి హాజరు కాలేదు. ఎట్టణంలో పారిశుద్ధ్యం చాలా అధ్వాన్నంగా తయారయింది.

రమణక్కపేట

రమణక్కపేట, కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా రమణక్కపేటలోప్రదేశలోఉద్యోగులు ఉపాధ్యాయులు మొన్న ఉరేగింపు జరిపారు. సర్పంచ్ శ్రీ చిట్టూరి సత్యనారాయణరావు అధ్యక్షతన సభ జరిగింది.

తాలూకా ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. లక్ష్మీపతి, తాలూకా టీచర్స్ గిల్డు అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ, జిల్లా టీచర్సు సమాఖ్య కార్యదర్శి శ్రీ రామశాస్త్రుల్లు ప్రసంగించారు.

రాజమండ్రిలో పౌర సభ

రాజమండ్రి, ప్రభుత్వ, మున్సిపల్ ఉద్యోగుల సమ్మె పరిస్థితులను ప్రజల కెరుకురచుటకుగాను, ఇటీవల అంధ్రపౌరసంఘం యువజన సమితి ఆధ్వర్యాన ఏర్పడిన పౌర సంఘం కోటగుమ్మంవద్ద డాక్టర్ ఎ. బి. వాగ్దేవరావు అధ్యక్షతను బహిరంగసభ జరిపారు.

సర్వశ్రీ ముట్నూరి సోమసుందరం, రమణం (రామములు), వరదా బ్రహ్మానందం— శ్రీకాకళ్ళ సత్యానందం— దాసరి సుబ్బారావు, శ్రీ శక్తి, జవ్వాది గంగరాజు, తులసి గంగాధర రావూరావు, ఎం. ఎస్. పారి ప్రభృతులు ప్రస్తుత అనిశ్చిత పరిస్థితివల్ల ప్రజల ఇబ్బందులను వివరించి పరిష్కారం త్వరలో జరగాలన్నారు.

రాష్ట్రఉద్యోగుల సమ్మె పరిష్కరింపబడక పోవటంవల్ల ఏర్పడిన ప్రతిష్టంభన తొలగింపబడాలనీ, ఉద్యోగుల కోర్కెలు సమంజసమే కానీ, ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఈ సమస్యను పరిష్కరించడం కష్టమని ముఖ్యమంత్రి ప్రకటన దృష్ట్యాను, పరిస్థితి మార్పును సూచించగలమని ఉద్యోగులు చెప్పుచున్నందు వల్లను, ప్రభుత్వం కూడా ఏదో సమాధాన యత్నము చేసి, సమ్మె విరమింపజేయుట అవసరమనీ అని ప్రజాబిప్రాయమనీ తీర్మానించారు. రాష్ట్ర గవర్నరుకుకూడా ఇట్టి విజ్ఞప్తి పంపించ తీర్మానించారు. (స్వ. వి.)

కర్నూలుమున్సిపల్ కౌన్సిల్ విజ్ఞప్తి

కర్నూలు, మే 9 : సమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ. ల కోర్కెలను అనుకూలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ మొన్న తీర్మానించింది.

బంగ్లాదేశ్ స్వాతంత్ర్య యోధులకు సహాయపడవలసిందిగా భారత ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఏకో తీర్మానం చేశారు.సమావేశానికి పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీ కె. నాగిరెడ్డి అధ్యక్షత వహించారు. (స్వ. వి.)

ఆళగడ్డ శాసనసభ్యుడు శ్రీ జి. తిమ్మారెడ్డి ఒక పత్రికా ప్రకటన చేస్తూ ఎన్. జి. ఓ. లరోని సంఘ వ్యతిరేక శక్తులు ముఖ్యమంత్రిని, ఆర్థికమంత్రిని నిందిస్తూ నిరాధారాలు చేయడమే కాకుండా దారిని వెడుతున్న వారిపై రాళ్ళు విసిరివేయటంవంటి దవుర్జన్య చర్యలలో కూడా పాల్గొంటున్నారని విమర్శించారు.

ఇతర పాఠశాల సిబ్బంది సమ్మెతు పదర్శన

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. లు, నాలుగవ తరగతి ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతుగా ఈ నెల 12వ మహారాష్ట్ర, అదితర పరుగు రాష్ట్రాల నాలుగవ తరగతి ఉద్యోగులు ప్రదర్శనలు జరుపుతారని, ఆంధ్రప్రదేశ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ విన్న ప్రకటించారు.

వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యనిర్వాహకులు, రాష్ట్ర ఎన్. జి. ఓ. లు, ఉపాధ్యాయులు, నాల్గవ తరగతి ఉద్యోగుల సమ్మెకు బలపరుస్తూ, ప్రభుత్వ వైఖరిని ఖండించారు.

కర్నూలు

కర్నూలు, మే 9: నిన్న ఉదయం జిల్లా సంఘం అధ్యక్షుడు శ్రీ రాజశెట్టి, కార్యదర్శి శ్రీ కాశీవిశ్వనాథం, పట్టణ అధ్యక్షుడు శ్రీ పరమశలాపు, అనుపత్రి సంఘం అధ్యక్షుడు బెంజమిన్, కరీంఖాన్‌లతో 18 మంది ఎన్. జి. ఓ. లను నిర్దిష్టమైన నేరాలపై అరెస్టు చేశారు. నిర్బంధంలోనికి తీసుకున్నారు. స్థానిక ఎన్. జి. ఓ. లు సమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ. లు నిన్న కలెక్టరు కార్యాలయం ముందు ధర్నా జరిపారు.

రిజిస్టరయిన వారి ద్వారా పెన్షన్‌దారులందరికీ పెన్షన్ యిస్తున్నట్లు తెలుస్తున్నది.

కర్నూలు జిల్లా విద్యార్థి ఫెడరేషన్ వారు సమ్మెదారుల పట్ల సానుభూతి తెలియజేశారు

సమ్మెచేస్తున్న ఎన్. జి. ఓ. లు వైఖరిని ధానను సభ్యుడు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి విమర్శించారు. పన్నులు చెల్లిస్తున్న 95 శాతం జీవప్రజానీకంతో తమ జీవన పరిస్థితి పోల్చిచూడకోవలసిందిగా అయనచెప్పారు. ముఖ్యమంత్రి అనుసరించిన గట్టి వైఖరిని ఆయన అభినందించారు. ముఖ్యమంత్రిని బలపరచవలసిందిగా పరిషత్ అధ్యక్షులను సమితి అధ్యక్షులను ఆయన కోరారు. (స్వ.వి.)

కడపలో

కడప, మే 9 : సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమూలంగా పారిశుద్ధ్య పరిస్థితి నానాటికీ అధ్వాన్నంగా తయారు కావడంతోపాటు లతో అసంతృప్తి, అభిప్రాయపడుతోంది. దీనిలో కొంతమంది ఎన్. జి. ఓ. లు నిన్న స్వయంగా పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణపురు ఎన్. జి. ఓ. లు పనికి తిరిగి వెళ్ళవలసిందిగా కోరడం కన్పించింది. ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘంవారు ఒక ప్రకటన చేస్తూ, సమ్మెలో పాల్గొనుటంటి కొన్నిమంది కూడా సమ్మెలో చేరుతు, దీనితో నున్న పరిస్థితిలో బయటపడేందుకు అవకాశం కలుగుతుందన్నారు. (స్వ. వి.)

ఎమ్మిగనూరు పురపాలక సంఘం సానుభూతి

కర్నూలు : కర్నూలుజిల్లాలోని ఎమ్మిగనూరు పురపాలకసంఘం ఉద్యోగులసమ్మె సానుభూతిని, మద్దతును వ్యక్తం చేస్తూ నిన్న ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమస్యను సత్వరంగా పరిష్కరించాలని ఈ తీర్మానం ద్వారా ముఖ్యమంత్రిని కోరారు.

ఎన్. జి. ఓ. లు, వారి కుటుంబ సభ్యులు సానుభూతిపరులు, మద్దతుదారులు విన్నమము కోర్కెలను వ్యక్తంచేసే వినాదాలు చేస్తూ పెద్ద ఊరేగింపు జరిపారు.

ఉద్యోగుల సమ్మె పరిష్కారానికి ప్రభుత్వం ఇంతవరకు చర్యలు తీసుకోవకపోవడంపట్ల కర్నూలుజిల్లా పత్రికా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. క్షేత్రి వివారం వ్యక్తం చేశారు.

ఇంక వారం రోజులు మాత్రమే — అనియాలోచిత ప్రదర్శనలు

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

ఏలూరు,సుబ్బ హైస్కూలు గ్రౌండు వద్ద
రోజూ 2 ఆటలు
సా. 6-30 గం. రా. 10 గం. లు
ప్రతి ఆదివారం మ్యాటినీ సా. 3 గం.

*

ఇదివరకు మీరెన్నడూ చీకట్లోనూ చీకట్లోనూ చూడనటువంటి టెలిట్రాపిజ్ గొప్ప ఆటని జంతువులూ మానవులూ రండి.

మా తదుపరి క్యాంపు
విజయనగరం

రు. 75,00,000
నంక్షేమ పథకముల ద్వారా
మీకేసుమా -

తమిళనాడు రాఫిల్
టిక్కెట్లు కొనండి
ఒక లక్ష రూపాయలు గెలుపొందండి
బహుమతుల పూర్తి మొత్తం రు. 7,00,000
మొత్తము బహుమతులు = 1222

తమిళనాడు రాఫిల్ నిధి "సేకరణలో పాలుపు చేయడంవలన ప్రతి ఒక్కరికి లాభదాయకమగును. ఈ విధంగా అదన విద్య, అదన వైద్య సహాయము, అదన గృహ నిర్మాణానికై ఉపయోగింపబడుచున్నది. తమిళనాడు రాఫిల్ నిధుల నుండి యేర్పాటు చేయబడిన ప్రత్యేక సంక్షేమ నిధి ద్వారా రు. 75,00,000 గ్రామ ప్రాంతములందు మరియు మద్రాసు నగరమునందు వైద్య సహాయముల విస్తరణకై కేటాయింపబడినది. మద్రాసు నగరమునందు వైద్య సంస్థలకై రు. 25,00,000 అనగా, జిల్లాలు మెడికేడ్ మరియు ఎన్‌కే యూనిట్ల సంస్థాపనకు, మరియు డిస్పెన్సరీల హోదా పెంచుటకు ఉపయోగింపబడును.

డ్రా తేది: 25-5-1971

ఇంతవరకు తమిళనాడు రాఫిల్ 248 అక్షాధిపతులను సృష్టించినది!
ఒక టిక్కెట్టు వెల రు. 1/- మాత్రమే.
అమ్మకము జరుగుచున్నది! త్వరపడండి!

జారీచేసినవారు: డైరెక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ & పబ్లిసిటీ, గవర్నమెంట్ ఆఫ్ తమిళనాడు, మద్రాసు—9.

ఉత్తర ప్రత్యుత్తరాలన్నియు డైరెక్టర్ ఆఫ్ లాటరీస్, తమిళనాడు, మద్రాసు—9 వారికి మాత్రమే పంపవలెను.
2 సిరీస్ జారీకి లోబడి

గెలుపు రు. ఒక లక్ష



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3
Editor: S. Sambhu Prasad. Phone: [redacted] 5667 & 5226